

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల


బుధవారం 3 డిసెంబర్ 2025 | 16 పేజీలు


# ఖాకీల కర్కశత్వం

## యువకుడిపై థర్డ్ డిగ్రీ.. తల్లిదండ్రుల ఆక్రోశం
## మరో నేరెళ్ళ ఘటన .. కుట్లు వేయించి మరి కటకటాల్లోకి
## అర్ధరాత్రి జైలుకు తరలింపు


కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: గత ఖా"కీచక"పర్వాన్ని జనాలు మరిచి పోయారని అనుకున్నారేమో లేక తామెందో చూపిద్దామని అనుకున్నారో కానీ, మళ్ళీ నేరేళ్ల ఘటన గుర్తుకు తెచ్చేలా యువకుడి ఒళ్ళు హూనం చేసి అర్ధరాత్రి జైలుకు తరలించిన ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది... నాటి నక్సలైట్లు, మధ్యలో వచ్చిన రౌడీ షీటర్లను ఏరి పారేసిన ఘనత వహించిన జిల్లా పోలీసులు, ప్రస్తుత తరం తమను ప్రశ్నించే స్థాయికి ఎదిగిందని మదనపడు తున్నారో ఏమోగానీ మరో నేరేళ్ల ఘటనను తలపించేలా లాఠీలతో ఓ యువకుడిని చితకబాది వీరంగం సృష్టించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

2లో



కొడుకు కోసం రాత్రి జైలు వద్ద ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు

2లో



# పైసలిస్తేనే పని..?

5 నెలలుగా కదలని ఫైలు.. విరాషత్‌తో విసుగు..

తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ బాధితుల ప్రదక్షిణలు

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త; సమస్య ఉన్న స్థలాన్నే పట్ట చేసేందుకు కొర్రీలు పెట్టే రెవెన్యూ అధికా రులు తండ్రి నుండి సంక్ర మించే భూమిని కుమారులకు విరాసత్ చేసేందుకు తిప్పలు పెడుతున్నారు. గత 5 నెలలుగా తమ తండ్రి భూమిని కొడుకుల పేరిట చేసుకునేందుకు స్లాట్ బుక్ చేసుకొని పట్టా చేయమని పలు మార్లు ప్రాధేయపడ్డ రెవెన్యూ అధికారుల మనసు చలించడం లేదు... ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది.

# రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాడ్ క ఫుల్ స్టాప్

2లో

సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత వ్యక్తిగత సమాచారం సామాజిక : ఎస్పి అశోక్ కుమార్




# రాజీకి నై.. పోటీకే సై..!

## గ్రామాల్లో కుదరని రాజీ బేరాలు..
## ఉపసంహరణకు విముఖత చూపుతున్న అభ్యర్థులు

మంథని ప్రభాతవార్త; గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పర్వం మొదలు కావడంతో పోటీకి దిగిన వారిని పోటీ నుండి తప్పించడానికి చేస్తున్న అభ్యర్థులు పడుతున్న తిప్పలు వర్కౌట్ కావడం లేదు. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించమని వచ్చేసారి నీకు నేను అవకాశం ఇస్తానని పోటీ నుండి తప్పుకొని తనకు సహకరించమని పోటీ చేస్తున్న అభ్యర్థులను వేడుకుంటున్నాను వారు కనికరించడం లేదు. నేటితో నామినేషన్ల పర్వం ముగియ నుండటంతో ఎట్టి పరిస్థితుల్లోనైనా తమ పైన పోటీ చేస్తున్న వారిని ఉపసంహరించు కునేందుకు చేయని ప్రయత్నం లేదు.

2లో



# ఖాకీల కర్కశత్వం..

## యువకుడిపై థర్డ్ డిగ్రీ

## తల్లిదండ్రుల ఆక్రోశం

## మరో నేరెళ్ళ ఘటన

## కుట్లు వేయించి మరి కటకటాల్లోకి

## అర్ధరాత్రి జైలుకు తరలింపు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

గత ఖా"కీచక"పర్వాన్ని జనాలు మరిచిపోయారని అనుకున్నారేమో లేక తామెందో చూపిద్దామని అనుకున్నారో కానీ, మళ్ళీ నేరెళ్ల ఘటన గుర్తుకు తెచ్చేలా యువకుడి ఒళ్ళు హూనం చేసి అర్ధరాత్రి జైలుకు తరలించిన ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది... నాటి నక్సలైట్లు, మధ్యలో వచ్చిన రౌడీ షీటర్లను ఏరి పారేసిన ఘనత వహించిన జిల్లా పోలీసులు,ప్రస్తుత తరం తమను ప్రశ్నించే స్థాయికి ఎదిగిందని మదనపడుతున్నారో ఏమోగానీ మరో నేరేళ్ల ఘటనను తలపించేలా లాఠీలతో ఓ యువకుని చితకబాది వీరంగం సృష్టించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కన్న తల్లిదండ్రులను కూడా చూసేందుకు అనుమతించక పోగా, కొడుకు ఆర్తనాదాలు విన్న తల్లి కన్నపేగు కలకల అన్నా మౌనంగా రోదించడం తప్ప ఏమి చెయ్యలేని పరిస్థితుల్లో మంగళవారం అర్ధరాత్రి వరకు జైలు ముందే రోదిస్తూ కూర్చున్నట్లు సమాచారం..

### కేసు ఏదైనా కొట్టే అధికారం ఉందా:?

కంప్లైట్ ఇచ్చిన వారు మేజర్... అక్యూజ్డ్ మేజర్.... కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ కి వచ్చిన తరువాత అయితే విచారణ జరిపించి కేసు పెట్టాలి,కోర్టుకు తరలించాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు 24 గంటలకు పైగా ఓ యువకున్ని కమిషనరేట్ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్లో ఉంచి వాతలు తేలెలా కొట్టి, చేతికి రక్తం వచ్చేలా క్రూరత్వం చూపించి,కుట్లు వేయించి మరీ మంగళవారం రాత్రి 9:30 తర్వాత జైలుకు తరలించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### 50 వేలు తీసుకుంది ఎవరు....?

అమాయకులైన తల్లిదండ్రులు తమ కొడుకును కొట్టకుండా ఉండేందుకో, లేక కేసు కాకుండా ఉండేందుకో 50 వేల రూపాయలు ఓ వ్యక్తికి ఇచ్చినట్టు ఆరోపిస్తున్నారు...ఎందుకు ఇచ్చారని వార్త అడుగగా సార్లు అడిగారు ఇవ్వాలి అని తీసుకున్నాడని అమాయకంగా చెప్తుండటం చూసేవాళ్ళ కళ్ళ వెంబడి నీళ్ళు తెప్పించేలా ఉంది...అయితే ఆశ్చర్యం కలిగించే విషయం ఏంటంటే డబ్బులు తీసుకున్నాడని ఈ వృద్ధులు చెపుతున్న వ్యక్తిని పోలీసులు సాక్షిగా నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.



కొడుకు కోసం రాత్రి జైలు వద్ద ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు

### మరో నేరేళ్ల ఘటన...!

గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేరేళ్ల ఘటన ప్రజలకు, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ గుర్తుండే ఉంటుంది... అప్పటి జైలు అధికారులు గట్టిగా నిలబడంతో నేరేళ్ల ఘటన బయటకు వచ్చింది... ఈ ఘటన ఏం కానుందో అనే విమర్శలు వినిపిస్తున్నాయి..

### పేపర్లు విసిరేసిన పోలీసులు...?

అక్యూజ్డ్ కాపీ,రిమాండ్ కాపీ గౌరవంగా తల్లిదండ్రులకు ఇవ్వాల్సి ఉండగా,యువకున్ని జైలుకు తరలించే క్రమంలో కరీంనగర్ జైలు పెట్రోల్ బంక్ వద్ద పారేసి వెళ్లడం వారి ఉద్యోగ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడమే కాక, సామాన్య జనాన్ని పోలీసు వారు చూసే చిన్న చూపుకు నిదర్శనంగా కూడా కనబడుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అమాయకంగా తమ కొడుకును పోలీస్ స్టేషన్ లో తీసుకొచ్చి తల్లిదండ్రులు అప్పగించగా, పారిపోయే ప్రయత్నంలో మేమే పట్టుకున్నాం అని పోలీసులు ప్రకటించుకోవడం వారి విజ్ఞతకే వదిలేయడం సముచితమవుతుందేమో మరి. సోమవారం పొద్దున్న స్టేషన్ కి వెళ్ళిన వ్యక్తి, ఎక్కడి గ్రౌండ్‌లో అడ్డం పడ్డాడో, ఎలా దెబ్బలు తగిలాయో వారికే తెలియాలి.కనిపించని నాలుగో సింహానికి, కనిపించే సీసీ కెమెరాలు సాక్ష్యంగా నిలుస్తాయో లేదో చూడాలి మరి...

# రాజీకి నై... పోటీకే సై..!

## గ్రామాల్లో కుదరని రాజీ బేరాలు

## ఉపసంహరణకు విముఖత చూపుతున్న అభ్యర్థులు

**మంథని ప్రభాతవార్త;** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పర్వం మొదలు కావడంతో పోటీకి దిగిన వారిని పోటీ నుండి తప్పించడానికి చేస్తున్న అభ్యర్థులు పడుతున్న తిప్పలు వర్కౌట్ కావడం లేదు. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించమని వచ్చేసారి నీకు నేను అవకాశం ఇస్తానని పోటీ నుండి తప్పుకొని తనకు సహకరించమని పోటీ చేస్తున్న అభ్యర్థులను వేడుకుంటున్నాను వారు కనికరించడం లేదు. నేటితో నామినేషన్ల పర్వం ముగియ నుండటంతో ఎట్టి పరిస్థితుల్లోనైనా తమ పైన పోటీ చేస్తున్న వారిని ఉపసంహరించు కునేందుకు చేయని ప్రయత్నం లేదు. సర్పంచ్ వార్డు సభ్యులు తమకు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పోటీ నుండి ఉపసంహరించు కుంటే గెలుపు మరింత సులభం అవుతుందని తమ పైన పోటీ చేసిన వారిని బతిమాలు కుంటున్నారు. అదే విధంగా నామినేషన్ వేసిన ప్రతి ఒక్కరు ఇదే పద్ధతిలో ఉండటంతో ఉపసంహరించు కునేవారు కరువయ్యారు. తమ పైన పోటీ నామినేషన్ వేసిన వారి బంధువులతో సన్నిహితులతో మాట్లాడించి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది అభ్యర్థులకు డబ్బులు ఆశలు సైతం చూపెట్టి తమ పైన పోటీ నుండి తప్పుకోవాలని అభ్యర్థిస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులు గా పోటీ చేస్తున్నవారు ఉపసంహరణ సమయం దగ్గర పడుతున్న కొద్ది వారి లోపల గుబులు పెరుగుతుంది. ముఖాముఖి పోటీ ఉన్న స్థానంలో నామినేషన్లను ఉపసంహరించు కోవడానికి అవసరమైతే ఎంతవరకైనా డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయంలో గత రెండు రోజుల నుండి గ్రామాల్లో జోరుగా రాజీ ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా పోటీ చేసిన అభ్యర్థులు మాత్రం వెనక దుగు వేయటం లేదు. కచ్చితంగా తాము పోటీలో ఉంటామని ఎట్టి పరిస్థి తుల్లో నామినేషన్ ఉపసంహరించు కునేది లేదని వారు చెపుతుం డడం తో గెలుపు బాటలో ఉన్న అభ్యర్థులు ఆందోళనలో పడ్డారు. మండ లంలో 35 గ్రామపంచాయతీ లకు 165 మంది నామినేషన్ దాఖలు చేశారు. ప్రతి గ్రామంలో 4 నుండి 6 గురు అభ్యర్థులు సర్పం చులుగా నామినేషన్ వేశారు. సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎంత ప్రయత్నించినా రాజీ కి ఒప్పుకోకుండా పోటీ కే సై అనటంతో గ్రామాల్లో బహుముఖ పోటీ తప్పేటట్టు లేదు. నేటి మధ్యాహ్నంతో నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియ నుండటంతో ఎంతమంది ఉప సంహరించుకుంటారో ఎంతమంది రంగంలో ఉంటారో వేచి చూడాలి.

# రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాడ్ క ఫుల్ స్టాప్

## సైబర్ అవగాహన కార్యక్రమం : డిజిపి శివధర్ రెడ్డి

## సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

## వ్యక్తిగత సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులతో పంచుకోవద్దు

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శ్రీ శివధర్ రెడ్డి,హైదరాబాద్ బంజా రాహిల్స్‌లోని టీజీ ఐసీసీ ఆడిటోరియమ్ నుండి వర్చువల్‌గా ప్రారం భించారు ఈ సందర్భంగా డి.జి.పి శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్ర మం ప్రధానంగా సైబర్ నేరాల పెరుగుతున్న పరిస్థితులు, కొత్త మోస విధానాలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాల్సిన డిజిట ల్ భద్రతా ప్రమాణాలపై విస్తృత అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది అన్నరు. డిజిటల్ ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అధునాతన పద్ధతుల్లో పెరుగుతున్నాయి.అందుకే ప్రతి పౌరుడు సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించాలి అని అన్నారు ."ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ " కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి విద్యార్థికి సైబర్ భద్రతపై అవగాహన చేరాలన్నారు. ప్రతి జిల్లా పోలీసులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలి" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ"సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి అని అనుమానాస్పద లింకులు, ఓటిపిలు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు అని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచ్నార, ఫోటోలను ఇతరులతో పంచుకోకూడదు అని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్స్ అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి" అని సూచించారు.ఈ యెక్క కార్యక్రమ లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.సైబర్ మోసల నివారణ గురించి టీజీ సిఎస్బి తయారు చేసిన పోస్టర్లు,అవగాహన వీడియోలు,ఆడియో క్లిప్‌లు ఇతర విజువల్ఇన్ఫర్మేషన్ మెటీరియల్ ను డిజిపి అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు"ఫ్రాడ్ క ఫుల్ స్టాప్" ప్రతిజ్ఞ చేసి ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పి ఆవిష్కరించారు ఈ సమావేశం లో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ , సైబర్ క్రైమ్ ఎస్. ఐ లు కృష్ణ, దినేష్,సిబ్బంది పాల్గొనరు.





# పైసలిస్తేనే పని..?

## 5 నెలలుగా కదలని ఫైలు.. విరాషత్‌తో విసుగు

## తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ బాధితుల ప్రదక్షిణలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;** సమస్య ఉన్న స్థలాన్నే పట్ట చేసేందుకు కొర్రీలు పెట్టే రెవెన్యూ అధికా రులు తండ్రి నుండి సంక్రమించే భూమిని కుమారులకు విరాసత్ చేసేందుకు తిప్పలు పెడుతున్నారు. గత 5 నెలలుగా తమ తండ్రి భూమిని కొడుకుల పేరిట చేసుకునేందుకు స్లాట్ బుక్ చేసుకొని పట్టా చేయమని పలు మార్లు ప్రాధేయపడ్డ రెవెన్యూ అధికారుల మనసు చలించడం లేదు...ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది.... బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... కోనారావుపేటకు చెందిన దూర్ల పెద లింగయ్య కు ఇద్దరు కొడుకులు,ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. పెద లింగయ్య పేరిట ఉన్న 2.29 ఎకరాల వ్యవసాయ భూమిని కొడుకులైన దూర్ల నారాయణ, దూర్ల రాజేశం ల పేరిట చేసుకునేందుకు 5 నెలల స్లాట్ బుక్ చేసుకున్నారు. తండ్రి పేరిట ఉన్న భూమిని విరాసత్ చేసుకునేందుకు కావాల్సిన పత్రాలతో పాటు కుటుంబసభ్యుల సర్టిఫికెట్ సైతం సమర్పించారు.అప్పటినుండి విరాసత్ చేయాలని ఆఫీస్ల చుట్టూ తిరగగా అదిగో ఇదిగో చేస్తామంటూ అధికారులు మాట దాటవేస్తూ వచ్చారు.. వ్యవసాయ కూలీ పనులు చేసుకునే తమకు నిత్యం ఆఫీస్ చుట్టూ తిప్పించుకోవడం ఎంతవరకు సమంజసం అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ తండ్రి భూమిని విరాసత్ చేసేలా చర్యలు తీసుకోవాలని దూర్ల నారాయణ వేసుకుంటున్నాడు.



# అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసూలు కల్పించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణం,జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనిలో 37 మంది వాటర్ మెన్ లు ఉన్నా నీటి సమస్య వస్తుందని,ప్రజలకు నీటి సరఫరా లో సమస్య లేకుండా వాటర్ మెన్ లను అధికారులు పర్యవేక్షించాలి.అమృత్ 2.0 కార్యక్రమంలో నిధులు ఉన్నాయని నిధులు వెచ్చించి తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి.వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పై ఆధారపడకుండా,తాగు నీటికి శాశ్వత ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని,నీటి సరఫరా కు మోటార్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ధర్మసముద్రం , ఎస్ కె ఎన్ ఆర్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌ల పనులు శరవేగంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అర్బన్ హౌసింగ్ కాలని లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వాణిజ్య సముదాయాలు (వెండింగ్ జోన్) ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు.పట్టణం హరిత హారం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కు చర్యలు తీసుకోవాలని,మొక్కలను లేని దగ్గర మొక్కలను నాటాలని అన్నారు.జగిత్యాల పట్టణంలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని లేవుట్ ప్రకారం సెట్ బాక్ తీసుకొని ఇంటి,వాణిజ్య సముదాయాలు నిర్మించే విధంగా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డి ఈ ఆనంద్ టీ పి ఓ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ లు చాంద్ పాషా,కొలగాని సత్యం,దుమాల రాజ్ కుమార్, టీ పి బి ఓ శ్రీకర్ ఎ ఈ లు అనిల్,లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా పొలాసలో లక్ష్మీ సరస్వతీ హావనం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లలిత మాత ఆలయంలో 2025 డిసెంబర్ 4 పౌర్ణమి సందర్భంగా శ్రీ లలితా మూల మంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హావన కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నామని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. లలితామాత ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజున హోమం, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ నంబీ వేణుగోపాలాచార్యకౌశిక మంగళశాషణంతో హావన కార్యక్రమాన్ని తీగుళ్ల విమ శర్మ నిర్వహిస్తారని,గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే హోమంలో భక్తులు పాల్గొనాలని స్వరూప సూచించారు.

## డీసీసీ అధ్యక్ష నియామక పత్రం అందుకున్న నందయ్యా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్‌గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మంగళ వారం టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం జరుగగా జగిత్యాల జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు.ఈ మేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన గాజంగి నందయ్యాకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, సీఎంలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు కృషి చేయాలని మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు తొందర్లోనే పూర్తిస్థాయిలో నియమించాలని రాబోవు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా డిసిసి అధ్యక్షులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపిచ్చారు.

## వివాహిత ఆత్మహత్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కుమ్మరివేణి లత(28)తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ అశోక్ తెలిపారు.మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు.ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పొలాస లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 02 న పొలాస గ్రామం స్థానిక రైతు సంఘం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించగా పొలాస పరిసర గ్రామాల నుంచి 88 మంది హాజరయ్యారు వారిని డాక్టర్ పరీక్షించి 43 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నందున వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి హాస్పిటల్ కు పంపడం జరిగింది ఆపరేషన్ రేపు ఉదయం నిర్వహించి మరుసటి రోజున పొలాస గ్రామం నందు చేరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లగట్ల శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి,డిసి తాటిపాముల వినోద్ కుమార్,చార్టెర్ ప్రెసిడెంట్ శ్రీరాములు సుదర్శన్ లయన్ సభ్యులు చిలుక రాజన్న,మానపురి శ్రీనివాస్, పొన్నగంటి సతీష్,కే మధుకర్,మెళ్ళ గంగరాజం ఎల్ల రవి,జయరాం సురేష్ గ్రామ యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెల్జీపూర్‌లో వ్యవసాయ బావుల వద్ద వరుస చోరీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వెల్జీపూర్ గ్రామంలోవరుస దొంగ తనాలు జరుగుతున్నాయి.గ్రామానికి చెందిన గుండ శ్రీనివాస్ వ్యవసాయ భావి వద్ద విద్యుత్ లైన్‌ను దొంగలు కట్ చేసి రాగి వైరును అపహరించారని ఆవేదన చెందారు.అదే గ్రామానికి చెందిన గుండ వెంకటేష్ రైతుకు సంబంధించిన స్తంభం నుండి భావి వరకు ఉన్న విద్యుత్ వైరును కూడా చోరీ చేసినట్లు తెలిపారు.నాలుగు రోజుల ముందు రేణుక ఎల్లమ్మ గుడి బోర్డుకు ఉన్న రాగి వైరును కూడా గుర్తు తెలియని వ్యక్తులు రాగి వైరు తీసుకెల్లారని పేర్కొన్నారు.ఒకే గ్రామంలో వరుసగా జరిగిన ఈ ఘటనలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న దుండగులపై దృష్టిపెట్టాలని రైతులు కోరారు.

## నేరాలు-దారుణాలు

## అప్పులు తీర్చే మార్గం లేక..... బీమా చేయించి..అన్నను హతమార్చి

### అల్లుడి సాక్షంతో అడ్డంగా దొరికి....

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోయిన ఓ వ్యక్తి, ఏకంగా తన అన్ననే అత్యంత కిరాతకంగా హత్య చేసి, దాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి, పెద్ద మొత్తంలో ఇన్సూరెన్స్ డబ్బులు కొట్టేయాలని పన్నిన కుట్రను కరీంనగర్ పోలీసులు ఛేదించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసులో, ప్రధాన నిందితుడితో సహా ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పట్టుబడిన నిందితులను కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు.రామడుగు గ్రామానికి చెందిన మామిడి నరేష్ (30) వ్యాపారాల్లో, ముఖ్యంగా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి సుమారు రూ. 25 లక్షలు నష్టపోయాడు. టిప్పర్ వాహనాల కిస్తీలు సహా మొత్తంగా రూ. 1.50 కోట్ల అప్పుల్లో చిక్కుకున్నాడు. ఈ అప్పుల నుంచి బయటపడేందుకు నరేష్ దుర్మార్గమైన ప్లాన్ చేశాడు.నరేష్ తన అన్న, మానసిక పరిపక్వత లేని మామిడి వెంకటేష్ (37) పేరుపై ఏకంగా రూ. 4 కోట్ల 14 లక్షల విలువైన పలు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నాడు. ఇందులో ఐసీఐసీఐ, ఆదిత్య బిర్లా, టాటా ఏఐజీ, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ వంటి సంస్థల నుంచి ఒక్కొక్కటి కోటికి పైగా విలువైన పాలసీలు ఉన్నాయి. దీంతో పాటు, అన్న పేరుపై రూ. 20 లక్షల గోల్డ్ లోన్ కూడా తీసుకున్నాడు. వెంకటేష్ చనిపోతే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయి, లోన్ మాఫీ అవుతుందనే దురుద్దేశంతో ఈ ఘాతుకానికి తెగబడ్డాడు.

### ప్లాన్ అమలు - టిప్పర్‌తో హత్య

ఈ కుట్రలో తన స్నేహితుడు నముండ్ల రాకేశ్ (సహాయం చేసిన వ్యక్తి), టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్‌ను భాగం చేశాడు. ఈ ప్లాన్‌కు సంబంధించిన చర్చల వీడియోను రాకేశ్ తన ఫోన్‌లో భద్రపరిచాడు.గత నెల 29 రాత్రి, ప్లాన్ ప్రకారం...డ్రైవర్ ప్రదీప్ టిప్పర్ (టీఎస్02యుడి 6261)ను మట్టి లోడ్‌తో రామడుగు శివారులోని భారత్ పెట్రోల్ పంప్ వద్దకు తీసుకొచ్చాడు.ముందుగా అనుకున్నట్లుగా, బ్రేక్ డౌన్ అయినట్లు నటించి, నరేష్‌కు ఫోన్ చేశాడు. నరేష్ తన అల్లుడు సాయి ద్వారా వెంకటేష్‌ను జాకీ ఇచ్చి టిప్పర్ వద్దకు జాకీ పెట్టాలి" అనే సాకుతో పంపాడు. నరేష్ అక్కడికి చేరుకున్నాక, టిప్పర్ స్టార్ట్ చేసి ఉంచి, జాకీని టైర్ కింద పెట్టి తిప్పమని తన అన్న వెంకటేష్‌కు చెప్పాడు. వెంకటేష్ సెల్ ఫోన్ లైట్ పెట్టుకొని జాకీ తిప్పుతుండగా, నరేష్ స్వయంగా టిప్పర్‌ను నడిపి, జాకీ తిప్పుతున్న అన్న వెంకటేష్ పైకి ఎక్కించాడు. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించాడు.డ్రైవర్ ప్రదీప్‌ను పారిపోవాలని చెప్పి, నరేష్ దీన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.

### అల్లుడి సాక్ష్యంతో వెలుగులోకి

వెంకటేష్ మృతిపై నరేష్ కుటుంబ సభ్యులకు, పోలీసులకు డ్రైవర్ యాక్సిడెంట్ చేశాడని చెప్పగా, నరేష్ అల్లుడు సాయి... టిప్పర్‌ను నడిపింది నరేషే అని తన తండ్రి మామిడి నర్సయ్యకు చెప్పాడు. దీంతో నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేశారు. మృతదేహ పంచనామా, స్థల పరిశీలన, సాక్ష్యాల సేకరణ అనంతరం, ప్రమాద ఘటనపై అనుమానాలు కలగడంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. మంగళవారం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా,వారు నేరాన్ని అంగీకరించారు.నిందితుల నుంచి హత్య కుట్ర వీడియో ఉన్న మొబైల్ ఫోన్, ఇన్సూరెన్స్ పాలసీలు, బ్యాంకు పాస్ బుక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసును విచారించి వాస్తవాలు బయటపెట్టి నిందితులను అరెస్టు చేసిన ఏసిపి విజయ కుమార్,ఇన్స్‌పెక్టర్ ప్రదీప్‌కుమార్, ఎస్.ఐ.రాజు సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. నిందితులపై సంబంధిత సెక్షన్లలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. మరిన్ని సాంకేతిక ఆధారాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని సిపి గౌస్ ఆలం తెలిపారు.

# విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా గీతాజయంతి

కోరుట్ల,టౌన్, ప్రభాత వార్త





గీతా జయంతిని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని విశ్వశాంతి కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ మరియు వక్తగా హాజరైన తెలుగు ఉపన్యాసకులు మరియు కవి బట్టు హరికృష్ణలు శ్రీకృష్ణుని విగ్రహం, భగవద్గీత గ్రంథముముందు దీపస్తుతితో ప్రారంభించారు. అనంతరం పాఠశాల హైస్కూల్ తెలుగు ఆచార్యులు,భగవద్గీత బోధించే కలకుంట్ల నితిన్ కుమార్ ఆచార్య మాట్లాడుతూ ప్రపంచంలో మనుషులకు పుట్టినరోజు (జయంతి) వేడుకలు ఉంటాయికానీ జయంతి(పుట్టినరోజు) జరుపుకునే ఏకైక అద్భుత, ఆదర్శపుస్తకం భగవద్గీత అని వివరించారు. అనంతరం ప్రి ప్రైమరీ,ప్రైమరీ మరియు హైస్కూల్ విద్యార్థినీవిద్యార్థులు భగవద్గీతలోని 12,14 మరియు ఇతర అధ్యాయాల శ్లోకాలను స్వరయుక్తంగా,చక్కగా చదివి అందరి అభినందనలు పొందారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శంకర్ శర్మ మాట్లాడుతూ భగవద్గీత చదవడం అలవాటు చేసుకుంటే స్పష్టమైన ఉచ్చారణతో పాటు,ఇతర భాషలు అలవోకగా నేర్చుకోవచ్చని, కోరుట్లలో మొట్ట మొదటిసారిగా భగవద్గీత క్లాస్ లను ప్రారంభించి,ఇతర స్కూల్స్ కు విశ్వశాంతి విద్యాలయం నేడు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనంతరం కార్యక్రమానికి వక్తగా హాజరైన బట్టు హరికృష్ణ మాట్లాడుతూ శ్లోకాలను చక్కగా చదివిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భగవద్గీతను పిల్లలు,పెద్దలు అందరూ నేర్చుకోవాలని,ఇది ఏ ఒక్క ధర్మానికో, వర్గానికో చెందినగ్రంథం కాదని, భగవద్గీత విశ్వమానవాళికి జీవితంలోని ప్రతీ సందర్భంలో ధైర్యాన్ని, శక్తినిచ్చే అద్భుతగ్రంథమని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి ప్రిప్రైమరీ,ప్రైమరీ మరియు హైస్కూల్ ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు మహా అన్న ప్రసాద వితరణ

కోరుట్ల, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో డిసెంబర్ 1 నుండి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మొదలైంది. ముందుగా ఆలయంలో ఆలయ అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్కు ఫల, పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కంటేశ్వర సేవా సమితి సభ్యుడు కుందారపు జితేందర్ వివాహ దినోత్సవ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గురు స్వాములు గడ్డం మధు, మరిపెల్లి రవి గౌడ్, తోట రాజు, జుంబర్తి రమేష్, కాసు క్రాంతి, నిమిషకవి నాగరాజు, నీలి శ్రీనివాస్, ఆలయ కమిటీ నిర్వాహకులు, కంటేశ్వర సేవా సమితి సభ్యులు వెంకటేశ్వర రావు, మరిపల్లి శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తోట రాజు, కోటేశ్వర్, పందిరి శ్రీనివాస్, నాగరాజు, రాజేందర్, గడేల రాజు, నేతి శ్రీకాంత్ మురళీధర్ రావు, ఆకుల రాజేష్, శివ వర్ధన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చండీ హవనం

కోరుట్ల, ప్రభాతవార్త :





పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చండీ హవనం నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ ల ఆధ్వర్యంలో నిత్య మండపారాధన, ఆరవ రోజు దత్త పారాయణ హోమము, ఉత్సవ మూర్తు లకు విశేష అభిషేకం, ..భౌమాశ్విని సంధర్భముగా చండి హోమము చేపట్టి, వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సోమవారం రాత్రి మహాలింగార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలే నర్సయ్య, ఆలయ ఈవో కాంతరెడ్డి, ధర్మకర్త లు గడ్డం కిరణ్, నేమురి భూమయ్య, పెంట అరవింద్, అల్లె సదాశివ్, శ్రీనివాసు, రాచకొండ దేవరాజఒ, కోటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గుంటి పెరుమాండ్ల కళ్యాణం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల శివారు లోని అతి పురాతనమైన గుంటి పెరుమాండ్ల దేవాలయంలో మార్గశిర మాస ద్వాదశి రోజున ఉదయం స్వామి మూల విరాట్టుకు ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి ఫల పంచామృత అభిషేకాదులు జరిపారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ స్వామి విగ్రహాలను ఊరేగింపుగా దగ్గర లో ఉన్న నదిలోకి తీసుకొని వెళ్లి చక్రస్నానం చేయించి కోరుట్ల పట్టణ పురోహితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, దేషముఖ్ ఫణింద్ర శర్మ, కుర్జి ఆదిశేషు,బ్రహ్మన్న గారి అరుణ్ శర్మ, విజయ్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామి అమ్మ వార్ల కళ్యాణం, స్థాపిత దేవతా హోమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ నెల ఐదవ తేది శుక్రవారం రోజున గుంటి పెరుమాండ్ల జాతర మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో చింత సురేష్,ప్రవీణ్, పీతాంబర్, ప్రసాద్, కొండల్ రావు, కోరుట్ల పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

# సాయి జీనియస్ హైస్కూల్ లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

కోరుట్ల, టౌన్, ప్రభాత వా ర్త




కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్ లో ప్రతి ఏడాది లాగే డిసెంబర్ 2న మంగళవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. 1994లో జరిగిన భోపాల్ గ్యాస్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధు లకు అంకితమిస్తూ ఈ కార్యక్ర్నమ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాన్ని నియంత్రించాల్సి న అవసరం, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేత లకు స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలి

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మంగళవారంలో పిహెచ్సి లో ఏర్పాటుచేసిన ఆశాడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉప వైద్య అధికారి మాట్లాడుతూ జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో కుటుంబ నియంత్రణ శిబిరం డిసెంబర్ 1నుండి వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగాఅందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అనంతరం వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం ,సూపర్ వైజర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. పురుషులకు మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించి, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సమీనా, సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ఫార్మాసిస్ట్ ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# నెల రోజులలో బోధన పద్ధతుల్లో మార్పు కనిపించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలనపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో నెల రోజులలో బోధన పద్ధతులలో మార్పు కనిపించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అభ్యాసన పద్ధతులను మెరుగు పరిచేందుకు పెద్దపల్లి జిల్లా లోని ఉన్నత పాఠశాలల్లో నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు మొదటి విడుత లో 30 పాఠశాలల తనిఖీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఇప్పటి వరకు 16 ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ప్యానల్ బృందాలు తనిఖీ చేసి తాము పరిశీలించిన పాఠశాల లో ఉపాధ్యాయ బోధనా తీరు, విద్య అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం, విద్యార్థుల హాజరు సంఖ్య వంటి వివరాలను అందించారని కలెక్టర్ తెలిపారు. అకాడమిక్ ప్యానెల్ అందించిన సమాచారం మేరకు పాఠశాలల్లో బోధన పద్ధతుల్లో చేస్తున్న మార్పుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల టి.ఎల్.ఎం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకు పాఠాలు అర్థం అవుతున్నాయో లేదో పరిశీలించాలని, రాబోయే నెల రోజుల వ్యవధిలో ఉపాధ్యాయుల పని తీరు మార్చుకోవాలని లేని పక్షంలో కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరిచి బోధన చేయాలని, తరగతి గదిలో కనీసం 80 శాతం విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల అవగాహన ఉండాలని, అవసరమైతే పాఠశాల స్థాయిలో అదనపు తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

కోనరావుపేటరూరల్:(ప్రభాతవార్త:



ఎస్సీ సర్టిఫికెట్‌తోనే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా, తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని నిమ్మపల్లి సర్పంచ్ అభ్యర్థి కమ్మరి స్వప్న అన్నారు. ఈ మేరకు నిమ్మపల్లి బస్టాండ్ ఆవరణలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామానికి ఎస్సీ మహిళ రిజర్వేషన్ కేటాయించడంతో ఎస్సీ కుల ధృవీకరణ పత్రంతోనే నామినేషన్ వేసినట్లు పేర్కొన్నారు. కానీ కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. తరాలుగా వస్తున్న మా కుటుంబ సభ్యులందరికీ ఎస్సీ కుల సర్టిఫికెట్ ఉన్నదని, తప్పుడు సర్టిఫికెట్లతో నామినేషన్ దాఖలు చేయాలేదని పేర్కొన్నారు. ఇక్కడ యువకులు తదితరులు ఉన్నారు.

## ఆలోచన అదిరె... కోతులు పరారె

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:



గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు పెరిగి పోతుండగా ఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి వి నూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో కోతుల బెడుద తీవ్ర తరమై ప్రజలు భయందోళన చెందుతున్నారు. ఈక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుచిత తన ఆలోచనతో ఎలుగుబంటి దుస్తులను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ కార్మికుడికి ఎలుగుబంటి వేషదారణ వేయించారు. ఉదయం, సాయంత్రం వేళలో వీధులన్నీ తిప్పించడంతో కోతులు ఎలుగుబంటి వచ్చిందని పారిపోతున్నాయి. దీంతో గ్రామంలో కొంత వరకు కోతుల నుండి ఉపశమనం పొందాడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ఎస్సై ప్రశాంత్ రెడ్డి**



ప్రభాతవార్త కోనరావుపేట :

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉందని ఈ సమయంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ పర్యటనలో ఆయనతో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తతే అయుధం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-"ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్ ఆవిష్కరణ**

**-జిల్లాలో 42రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మార్గదర్శకత్వంలో రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థులందరితో సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు రూ. 2 వేల కోట్లు సైబర్ మోసాల రూపంలో నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి నివారణ ప్రజల్లో అవగాహన పెంపునే ప్రధాన మార్గమని తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపు ద్వారా తమ కుటుంబాలు, పరిసరాల్లోని ప్రజలను కూడా అప్రమత్తం చేయగలరని పేర్కొన్నారు. అలాగే లోన్ యాప్స్, ఆన్‌లైన్ లింక్స్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, ఓటిపి స్కామ్స్, డిజిటల్ అరెస్ట్, వాట్సప్/ట్విట్టర్ లింక్స్, ఆన్‌లైన్ స్క్రాచ్ కార్డ్స్, ఏపికె ఫైల్స్ వంటి పద్ధతుల ద్వారా నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని, అలాగే ఎన్‌సిఆర్‌పి ఫోర్టల్‌లో ఫిర్యాదు చేయగలిగితే సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సత్యనారాయణ, టౌన్ సీఐ నరేష్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

**చందుర్తి ఎస్సై రమేష్**

చందుర్తి ప్రభాతవార్త



శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేలా సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంతోపాటు ఎన్గల్, మర్రిగడ్డ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై గ్రామస్తులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రశాంతత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేందుకు గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో పార్టీలను కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పమన్నారు, మద్యం,డబ్బు పంపిన పై నిగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు, గ్రామాల్లో విభేదాలు సృష్టించవద్దన్నారు, ఎన్నికలవేళ గ్రామాల్లో ఏమైనా అల్లర్లు, ఘర్షణలు జరుగుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**-రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి..**

**-ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి**

**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-తూకం విధానం, గన్నీ సంచుల లభ్యతపై ఆరా..**

కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## నామినేషన్‌ల స్వీకరణకు సర్వం సిద్ధం

**-నామినేషన్‌ల స్వీకరణపై సమన్వయ సమావేశం**

కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడవ విడత పంచాయతీ నామినేషన్‌ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు నామినేషన్‌ల స్వీకరణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. కాగా నామినేషన్‌ల స్వీకరణకు సంబంది. ంచిన మెటీరియల్‌లను డిస్ట్రిబ్యూషన్ చేశారు. సమావేశంలో ఎంపీడిఓ అడ్డూరి బాబు, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపీఓ పిల్లి వీరస్వామి, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

ప్రభాతవార్త కోనరావుపేట

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. కోనరావుపేట మండలకేంద్రానికి చెందిన చల్ల శివారెడ్డి. దుండిగాల లక్ష్మి, వీరమల్ల శశివర్ధన్ (11) లు వివిద ప్రాంతాల్లో కుక్క కాట్టు కు గురయ్యారు. వెంటనే కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. కాగా గత కొన్ని నెలలుగా కుక్కల, కోతుల బెడద ఎక్కువ అఉవతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని,ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి జైపాల్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందు తున్నట్లు వంటి సేవలు,గర్భిణి స్త్రీలతో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి లోనే కాన్పులు చేసుకోవాలని ,సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కలిగించాలని ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూమ్ పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను,ల్యాబ్ ను పరిశీలించి టి హబ్కు పంపిస్తున్న శాంపిల్, క్షయ వ్యాధి సంబంధిత కేసుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,డాక్టర్ తాటిపర్తి శివాని,సిహెచ్ఓ వెంకట లక్ష్మి, హెచ్ఈఓ రమేష్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జగ్గసాగర్ లో సర్పంచ్ పదవికి వేలం పై ఫిర్యాదు

**వ్యతిరేకిస్తే గ్రామ బహిష్కరణ చేసారని పిర్యాదు.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో భాగంగ సర్పంచ్ పదవికి నామినేషన్లు వేసిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి..రూ.28.60 లక్షలకు వేలం వేశారని,వ్యతిరేకించిన వారిపై గ్రామ బహిష్కరణ చేశారని గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు పోలీసులకు,ఆర్డీవో, ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పిర్యాదు చేసినట్లు తెలిపారు.వివరాల్లోకి వెళితే.. మెట్పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో సర్పంచ్ పదవి బీసీలకు రిజర్వేషన్ రాగ..గ్రామ వీడీసీ సభ్యులు తమకు ఎలాంటి సమా చారం ఇవ్వకుండానే వేలంపాట నిర్వహిం చారంటూ అదే గ్రామానికి చెందిన గురటి కాపు సంఘం సభ్యులు పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేశారు.కాగా వేలంపాటలో ఓ వ్యక్తి రూ. 28.60 లక్షలకు పలికి పదవిని దక్కిం చుకున్నాడని,అంతేకాకుండా ఈరోజు ఉప సర్పంచ్ తోపాటు, వార్డ్ సభ్యుల పదవులకు సైతం వేలం పాట నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.దీంతో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగకుండా వేలం పాట నిర్వహించడాన్ని అడ్డుకున్నందుకు తమను గ్రామ బహిష్కరణ చేసారని గురేటి కాపు సంఘం సభ్యులు వాపోయారు.అలాగే గ్రామంలో మాతో ఎవ్వరు మాట్లాడవద్దని హుకుం జారీ చేసారని ఆరోపించారు. అంతేకాకుండా జగ్గాసాగర్ గ్రామ శివారులోని వరద కాలువ కోసం భూమి సేకరించగా మిగిలిన ప్రభుత్వ భూమిని వీడీసీ సభ్యులు సంఘాల వారిగా కాజేయాలని చుస్తున్నారన్నారని పేర్కొన్నారు.దీంతో జగ్గసాగర్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల సమయంలో వేలం అలజడి నెలకొనడంతో సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థుల్లో అయోమయంలో తెలియాడుతున్నారు.ఏది ఏమైనా నామినేషన్ల ఉపసంహరణ నేటితో(బుధవారం) ముగియనుండగా..ఏ సమయంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

**సర్పంచ్ పదవికి వేలం పై అధికారుల విచారణ.**

**ఎంపీడీఓ సురేష్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ సురేష్ అన్నారు. మండలం లోని జగ్గసాగర్ గ్రామంలో సర్పంచ్ పదవిని రూ.28.60 లక్షలకు వేలం వేశారనే విషయమై అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,సర్పంచ్ అభ్యర్థు లతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి,విచారణ నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ఇష్టపూర్వకంగా చేయాలని, ఎవరైనా అభ్యర్థులు సర్పంచ్ పదవికి వేలం పాట పాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాగా ఈసమావేశంలో సర్పంచ్ అభ్యర్థులు,విడిసి సభ్యులు సర్పంచ్ పదవికి వేలం వేయలేదని అధికారుల ముందు తెలియచేశారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ నీత,ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్, ఆర్ ఐ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.కాగా.. జగ్గసాగర్ గ్రామంలో విడిసి సభ్యులు సర్పంచ్ పదవికి రూ.28.60 లక్షలకు వేలం వేశారని,ఈవిషయం నిలదీస్తే కులబహిష్కరణ చేసారని మెటుపల్లి డిఎస్పీ రాములు,ఎస్ ఐ కిరణ్ కుమార్ కు,ఆర్డీవో,ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం పిర్యాదు చేయడం కొసమెరుపు.

# మెట్‌పల్లి వార్త

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ మహాదేవ హాస్పిటల్ అలాగే సాయి సంజీవని హాస్పిటల్ నూతనంగా ప్రారంభం చేసిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. అనంతరం టీపీసీసీ డెలిగేటి సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావ్ ను అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబుద్దిన్ పాషా లను హాస్పిటల్ యాజమాన్యం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, వెంకటగిరి, కల్లెడ గంగాధర్, సింగరపు అశోక్, మహేందర్, శ్రీకాంత్, మల్లేష్, సమీర్ ,సర్వార్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పంప్ హౌస్ పనులు వేగవంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి రాజా గౌడ్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మిషన్ భగీరథ పంప్ హౌస్ పనులు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్, మెట్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి రాజాగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద ప్రహరీ గోడ నిర్మాణాన్ని అలాగే పంప్ హౌస్ ను కమిషనర్ మోహన్ తో కలిసి పరిశీలించారు. పంప్ హౌస్ పనులు, ప్రహరీ గోడ పనులు వేగవంతం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టీ.మోహన్, ఏ ఈ దీపక్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ విష్ణు, ముజీబ్, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, సృజన్, నరసయ్య పాల్గొన్నారు.

## గ్రామ బహిష్కరణ చేసిన వారిపై కేసు, బైండోవర్

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో గుడేటి కాపు సంఘం సభ్యులను గ్రామ బహిష్కరణ చేసిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులపై మంగళవారం కేసు నమోదు చేసి,తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.వివరాల్లోకి వెళితే.. జగ్గసాగర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వేలం వేశారని,అలాగే వరద కాలువ భూముల విషయంలో గుడేటి కాపు సంఘం సభ్యులను గ్రామ బహిష్కరణ చేశారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే


**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలోని 75 ఆత్మీయ కుటుంబాలను మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి, ఎల్లవేళలా కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నీల కుమార్, బిఆర్ఎస్ నేతలు తాళ్ళపెల్లి మహేష్, వోరేం భానుచందర్, క్రాంతి, యాసిన్, రాజేందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరికలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన బిజెపి నేతలు అల్లపు రెడ్డి పద్మ శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అల్లపు రెడ్డి సమ్మిరెడ్డి తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై మంగళవారం కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు రాగా నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, పర్లపెల్లి రమేష్, సదానందం, ప్రసాద్, గోపాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ, అనుబంధ రంగాల కార్మికుల కూలి పెంచాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ , అనుబంధ సంఘాల కార్మికుల కూలి పెంచాలని సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో పాలిస్టర్ యజమానుల సంఘం అధ్యక్షుడు అడేపు భాస్కర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్మికుల కూలి 15 రోజులలో పెంచుకుంటే సమ్మెకు వెళ్లడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు నక్క



దేవదాస్ , వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం , ఉడుత రవి , వైపని వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలిగేటి శ్రీనివాస్ , గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం అమ్మకాలపై నియంత్రణ విధించాలి బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మద్యం అమ్మకాలపై నియంత్రణ విధించి, బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలనీ ఏఐఎఫ్టీ యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో దశరథం మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తున్న పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే తన ప్రభుత్వ నడుపుటకు మద్యం ఆదాయం పైనే ఆధారపడి మద్యం టెండర్లు ముందుగానే జరిపి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగించడానికి గ్రామాల్లో అనేక బెల్ట్ షాపులు ఉన్న వైన్ షాపులకు అనుబంధంగా పర్మిట్ రూములను అనుమతించింది అన్నారు. ప్రభుత్వం 9 సంవత్సరాలు పరిపాలన కొనసాగించి సామాన్య ప్రజలకు అందుబాటులోని కి అని చెప్పి చీప్ లిక్కర్ను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్ది అన్నారు. ప్రజలు ఇంకే సమస్యలు ప్రస్తావించకుండా గ్రామ గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న పట్టించుకోకుండా కేవలం మద్యంపై వచ్చే ఆదాయం ఆసక్తి చూపిందన్నారు




. వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూములు నిబంధనలు పాటించకపోయినా పట్టించుకునే నాధుడు లేదు వైన్ షాపుల నుండి విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం నిత్యం సరఫరా అవుతుంది అని ఆరోపించారు. ప్రజా పాలక ప్రభుత్వం తన మద్యం పాలసీని మార్చుకొని బెల్ట్ షాపులను రద్దుచేసి పర్మిట్ రూముల పై నిగా ఉంచి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసే వైన్స్ లపై కఠిన చర్యలు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జ దేవదాస్ ఆకిన సత్తయ్య ద్యా నపల్లి ఎల్లయ్య రాజేషములు పాల్గొన్నారు




## ఆర్ ఓ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ మంగళవారం తనిఖీ చేశారు.ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు,పెద్దలింగాపూర్ గ్రామాలలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్ల,హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించి,తగు సూచనలు చేశారు.ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలోఇల్లంతకుంట ఎంపీడీఓ శశికళ సిబ్బంది ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై తహసీల్దార్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ట్రైనర్లు పీ పీ టీ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు. వారికి సంబంధిత అప్లికేషన్లు ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, వాటిని ఎస్ఈసీ నిబంధనల ప్రకారం నింపి అందజేయాలని సూచించారు.ఈ శిక్షణలో శిక్షణ నోడల్ అధికారి శేషాద్రి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీ మ్రరాజం, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి భర్త పై దాడి అమానుషం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం సర్పంచ్ అభ్యర్థి మామిడి యాదగిరి యాదవ్ పై జరిగిన దాడిని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. దాడి సంఘటనపై మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై దాడులు చేయడం, బెదిరింపులకి పాల్పడటం సమంజసం కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా యాదవుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. యాదవుల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంరక్తదాన శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు

డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:రక్త దానంతో ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని, తలసేమియా, హిమోఫీలియా లాంటి రోగులకు రక్త దానం ఎంతో మేలు చేస్తుందని, రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండని న్యాయవాదులకు వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ ప్రసంగిస్తూరక్తం కొరత తీవ్రంగా పెరుగుతున్న తరుణంలోథలసీమియా పిల్లలు,అత్యవసర శస్త్రచికిత్సలు,క్యాన్సర్, ప్రమాద బాధితులుప్రాణాలు చేతిలో పెట్టుకొని రక్తానికై ఎదురు చూస్తున్నారని,మన దేహం నుంచి వెలువడే ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు వెలుగునిస్తుందని రక్తం ఇవ్వండం ప్రాణాన్ని నిలబెట్టడం మనిషితనమని, మానవత్వానికి ప్రతీకని అన్నారు. ప్రతివారు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమార్, న్యాయమూర్తులు క్షమా దేశ్ పాండే, రామలింగం, నారాయణ బాబు, ఉషా క్రాంతి, పూజ, నందికొండ రితిక, హారిక, వెంకట చంద్ర ప్రసన్న, వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, హనుమకొండ బార్ మహిళా సంయుక్త కార్యదర్శి, కోశాధికారి సిరిమల్ల అరుణ, వరంగల్, హనుమకొండ గ్రంథాలయ కార్యదర్శులు గుండ కిషోర్, వెంకట్, సీనియర్ ఇ.సి మెంబర్ ఇజ్జగిరి సురేష్, మహిళా సీనియర్ ఇ.సి కళకోట్ల నిర్మల జ్యోతి, ఇ.సీ సభ్యులు మర్రి రాజు, జాటోతు రవి, తోట అరుణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ శాఖ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె కిషన్ రావు, బ్లడ్ డోనర్ మోటివేటర్ గంధసిరి శ్రీనివాస్, మడిపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన 60 మంది న్యాయవాదులకు ప్రతి సభ్యునికి పండ్లు పంపిణీ చేసి సర్టిఫికేట్లు ఇచ్చి అభినందనలు తెలిపారు. రక్తంతో ప్రాణాలను కాపాడే ఈ సేవలో పాల్గొన్న అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## బయో మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే,నాగరాజు,మేయర్ సుధారాణి

కాజీపేట్ డిసెంబర్2(ప్రభాతవార్త)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ రాంపూర్ మున్సిపల్ డంపింగ్ యాడ్ సమీపంలో నూతనంగా బయో మైనింగ్ ప్రాజెక్టును మేయర్,గుండు.సుధారాణి,కమిషనర్,చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి,కే.ఆర్.నాగరాజు ప్రారంభించారు.త్వరలోనే మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతంగా,పరిష్కరించబడుతుందని,ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం తో మాట్లాడాను,డంపింగ్ యార్డ్ వల్ల ఫామ్ అయ్యే ఫాగ్ తో ప్రమాదాలు,జరుగుతున్నాయని,డంపింగ్ యార్డ్ సమస్య గుది బండగా మారిందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి 1/3 నిధులు కేటాయించాలని,విలీన గ్రామాలు వేగంగా వ్యాప్తి అవుతూ అభివృద్ధి చెందుతున్నాయని, విలీన గ్రామాల నుండి అధికంగా రెవెన్యూ, క్యాంపు డ్యూటీ మున్సిపల్ కార్పొరేషన్ కు వస్తుందని, వెల్లిన గ్రామాల అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే ఊరుకోనని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారుహైదరాబాద్ హైడ్రా మాదిరిగానే వరంగల్లో హైడ్రా తీసుకువస్తే ఆక్రమణకు గురైన చెరువులు,నాళాలు తొలగిపోయి వరంగల్ నగరం సేఫ్ గా ఉంటుందని,హైడ్రా తీసుకురావాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.హైడ్రాపై కొంతమంది నేతలు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మలేదని,అసత్య ప్రచారాలు చేసే వారి ఓటు ద్వారా బుద్ధి చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,కేతార్.దిలీప్ రాజ్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్,పైడిపాల.రఘు చందర్,మండల పార్టీ అధ్యక్షుడు,సారంపల్లి. శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు,వనమ్కల.నాగరాజు,నాయకులు, కార్యకర్తలు,మడికొండ గ్రామస్తులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యతకు ప్రతీక మాజీ డిప్యూటీ మేయర్ కాజా సిరాజుద్దీన్

డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: హనుమకొండ గుడిబండల్ గుడిలో మత సామరస్యతకు అతీతంగా ముస్లిం సోదరుడు మాజీ డిప్యూటీ మేయర్ కాజా సిరారుద్దీన్ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది అయ్యప్ప భక్తులకు మహా అన్నదానం నిర్వహించి స్వయంగా అయ్యప్ప స్వాములకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దేవులపల్లి ప్రదీప్, రాజబోయిన అశోక్, చాగంటి రమేష్, ముద్దు ప్రేమ్ కుమార్. గోపిరెడ్డి గోపి, నవీన్, స్టాలిన్, నాగరాజ్, పద్మాకర్, సుమన్. సురేష్, గరిగె రాజేందర్, కళాబృందం జెన్ని గురుస్వామి, చైతన్య రామచందర్, కోకిల పాల్గొన్నారు.

## నేడు వరంగల్ 2 డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

డిసెంబర్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వీ3 12 2025 బుధవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.00 గంట వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా హనువ ఎకొండ నుండి ములుగు, పస్రా, తాడ్వాయి, ఏటూర్ నాగారం, మంగపేట మరియు హన్మకొండ నుండి హైదరాబాద్ రూట్ లో ప్రయాణించే ప్రజలు ప్రయాణికులు బస్సు సర్వీసులపై తమ యొక్క సలహాలను, సూచనలను 7382425150 నెంబర్ కు డయల్ చేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ నేటితో ముగింపు**

**◆ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్**

రాయికల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 2 తో ముగియనున్న నేపథ్యంలో రాయికల్ మండలం వడ్డె లింగపూర్, కొత్తపేట మరియు అల్లీపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన



నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 14వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా...శంకుల పల్లి పోచమ్మ వాడ రైతు వృత్తి ఆధారిత ప్రాంతం..జగిత్యాల పట్టణం నలువైపులా మార్కెట్ లను అభివృద్ధి చేయటం జరిగింది.భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా మున్సిపల్ నిబంధనలు ప్లాట్ యాజమాన్యం,భూ యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలి...ప్రజలందరి భాగస్వామ్యం తో పట్టణం అభివృద్ధి.జగిత్యాల పట్టణ అభివృద్ధి కి 62 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది..రాష్ట్రం లోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు.గతంలో జగిత్యాల పట్టణ శంకుల పల్లి విజయపురి రైల్వే జోన్ గా ఉందని, ఇంటి నిర్మాణాలకు అనుమతి రాదని,తాను జోన్ల మార్పు చేయటం ద్వారా చట్టబద్ధ ఇంటి అనుమతులు వస్తున్నాయి అని అన్నారు.గత నాయకులు జోన్ల మార్పు చేయకపోవడం వల్లనే ఇష్టా రీతిన ఇంటి నిర్మాణాలు.లేఅవుట్ ప్రకారం నిర్మాణాలకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి ఆలోచన చేయాలని కోరారు.ప్రతి వార్డులో రోడ్ల కు ఇరువైపుల మొక్కలు నాటాలి అధికారులు పర్యవేక్షణ చేయాలి.ఎస్ కె ఎన్ ఆర్ పరిసర ప్రాంతాల్లో నీటి కొరత పరిష్కారానికి ఎస్ కె ఎన్ ఆర్ కలశాల ఆవరణలో 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల సామర్థం తో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ తాజా మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ బద్దం జగన్ మోహన్ రెడ్డి కూతురు రాజేష్ కోరే గంగమల్లు పిట్ట ధర్మరాజు పంబాల రాము తిరుమలయ్య గంగన్న లింగారెడ్డి చెట్పల్లి సుధాకర్ కూతురు శేఖర్ దుమాల రాజ్ కుమార్ డి ఈ ఆనంద్ ఎ ఈ అనిల్ పట్టణ వార్డు ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్‌గా దురిశెట్టి మనోహర్ నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర పునరుద్ద రణీయ ఇంధన వనరుల సంస్థ (రెడ్కో) ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ గా రిటైర్డ్ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పదవిలో అతను ఏడాదికాలం పాటు కొనసాగుతారు. విద్యుత్ సంస్థలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించిన అనుభవం, వినియోగదారులు, రైతులతో విస్తృత పరిచయాలు ఉండటం వల్ల హరిత ఇంధన ఉత్పత్తి లో పీఎంసూర్యఘర్, పీఎంకుసుమ్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, తదితర ప్రభుత్వ పథకాల అమలు, సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు, వ్యవసాయ భూముల్లో రైతుల ప్రైవేట్ సోలార్ ప్రాజెక్టుల స్థాపన, ప్రభుత్వ భవనాలపై సోలార్ పలకల ఏర్పాటు వంటి నిర్దేశించిన లక్ష్యాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వేగవంతంగా సాధించడంలో మనోహర్ సఫలం అవుతారని భావిస్తున్నారు.ఈ నియామకానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెడ్కో చైర్మన్ డా.శరత్, ఎండీ అనిల తదితరులకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, హరిత ఇంధన ఉత్పత్తికి సంబంధించి ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వారికి కలిగే లాభాల గురించి వినియోగదారుల్లో అవగాహన కల్పించి సమన్వయం చేస్తానని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# జగిత్యాల వార్త

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన జగిత్యాల విద్యార్థులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27,28,29,30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు పాల్గొని 8 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. కె. చైతన్య జూనియర్స్ కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, బి. సౌమిత్ రాజ్ వెండి పథకం సాధించగా సి హెచ్. శ్రీనిధి కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, కటా విభాగంలో కాంస్య పథకం, కె. రిషిక కుమితే ( ఫైట్ ) విభాగంలో వెండి పథకం కటా విభాగంలో కాంస్య పథకం ఎం. లాస్యశ్రీ అండర్ 14 ఇయర్స్ కుమితే ( ఫైట్ ) లో కాంస్య పథకం, కటా లో కాంస్య పథకం సాధించారని అన్నారు.పథకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,ఆనంతుల కాంతారావు తదితరులు అభినందించారు.

## దివ్యాంగ ఉద్యోగులకు ఓడీ సౌకర్యం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న బుధవారం దివ్యాంగ ఉద్యోగులందరికీ ఆదర్ డ్యూటీ (ఓడీ )సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. మహిళ లు, పిల్లలు, వికలాంగుల, ప్రభుత్వ సీనియర్ సిటిజెన్స్ విభాగం ప్రభుత్వంకు నివేదించిన దృష్ట్యా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రము లోని అన్ని జిల్లాల్లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు వీలుగా ఈ నెల 3న దివ్యంగులయిన ఉద్యోగుల కందరికీ ఓడీ సౌకర్యం ను జీ. వో. ఆర్. టి. నెంబర్. 1683 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణా రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని దివ్యంగ ఉద్యోగుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ..పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్‌లు,సభలు,సమావేశాలు నిర్వహించందాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం

- కార్మికులు,సిబ్బందికి రూ.30 లక్షల జీవిత బీమా
- ఆరోగ్య జాగ్రత్తలు తప్పక పాటించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా వారి కోసం ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. వారధి సొసైటీ సహకారంతో మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయితో కలిసి కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మి కులు విధిగా పిపిఈ కిట్లను ధరించాలని, ఆరోగ్య జాగ్రత్తలను తప్పక పాటించాలని సూచించారు. ఇప్పటికే మునిసిపల్, పంచాయతీ కార్మికులకు జిల్లా యంత్రాంగం తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కార్మికులతో సహా జవాన్లు ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిసిటీ కార్మికులతో సహా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా చేయించామని వివరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో వైద్యుడు సహా మందులు అందుబాటులో ఉంటాయని, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మికులు వారి కేవైసీ వివరాలు సమర్పించాలని సూచించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఈఎస్ఐ చెల్లిస్తున్నామని, అనారోగ్య రీత్యా సెలవులు అవసరమైన వారు ఈఎస్ఐ ద్వారా జీతాలు పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనారోగ్యంతో ఉన్న కార్మికులు మెడికల్ ఇన్ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.కార్మికుల ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహినుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా, పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని మెటీరియల్స్ సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా పిఓ ,ఏపిఓలకు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు.ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనానిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం

### జిల్లా మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్

మానకొండూర్, ప్రభాతవార్త :



పల్లెల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని, స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని జిల్లా మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర బిజెపి నాయకులు గుగ్గిలపు రమేష్ అన్నారు. మండలంలోని ఊటూరు, పచ్చునూర్, వెల్ది, వేగురుపల్లి, లక్ష్మీపూర్, అన్నారం, రంగపేట, మానకొండూర్ గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, మండల బిజెపి నేతలతో కలిసి నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసుకువెళ్లి బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు నగునూరి ప్రవీణ్, మడ్డి రాకేష్ , సంజీవరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన సిపి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలంలో నాలుగు గ్రామాలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం సందర్శించారు. ఇందులో భాగంగా రేకొండ, చిగురుమామిడి, సుందరగిరి, బొమ్మనపల్లి గ్రామాల్లోని స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచి వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రమైన చిగురుమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కూడా సందర్శించారు. నామినేషన్ కేంద్రాల పనితీరును పరిశీలించారు. రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు సజావుగా, విజయవంతం అవటం లో ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. మండలంలోని మొత్తం పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలీస్ శాఖ సిబ్బంది ఎంత అవసరం పడుతుంది అని ఆరా తీశారు. ఏసిపి విజయకుమార్, సిఐ సదన్ కుమార్, ఎస్సై ఆర్ సాయికృష్ణ, ఏఎస్ఐ వి తిరుపతి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రూ. 2 లక్షల భీమా చెక్కు అందజేత

### వెల్ది యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ డి. శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూ. 2 లక్షల ప్రమాద భీమా చెక్కును వెల్ది బ్రాంచ్ మేనేజర్ డి. శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపు హరీష్ అనే యువకుడు అక్టోబర్ 7న,సిద్దిపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు వెల్ది యూనియన్ బ్యాంకు లో ( పీఎంఎస్ బి వై) ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం ద్వారా రూ. 20 లతో ప్రమాద బీమాను నమోదు చేసుకున్నారు. బీమా పథకం ద్వారా మంజూరైన రెండు లక్షల నగదు బీమా చెక్కును నామిని ఆయన తండ్రి బిక్షపతికి అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ డి. శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యూ. సాయి శివ, క్యాషియర్ పి. కృష్ణ కాంత్, సిబ్బంది దివ్య పాల్గొన్నారు.

## అట్టహాసంగా అంజుత్ రావు నామినేషన్

### వెయ్యి మంది మద్దతుదారులతో ర్యాలీ

మానకొండూర్: ప్రభాత వార్త:





సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ మంగళవారంతో ముగిసింది.ఆది,సోమ,మంగళవారం తో కలిపి మూడు రోజుల పాటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది.మండలంలోని 12 నామినేషన్ క్లస్టర్ కేంద్రాలలో చివరి రోజైన మంగళవారం వివిధ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు అట్టహాసంగా నామినేషన్ లు దాఖలు చేశారు.మండలంలోని గంగిపల్లి గ్రామంలో వాల అంజుత్ రావు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సర్పంచ్ అభ్యర్థిగా అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.వ ుహిళలు, యువకులు,గ్రామస్తులు సుమారు వెయ్యి మంది అంజుత్ రావుకు మద్దతుగా తరలి వచ్చారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించి నామినేషన్ క్లస్టర్ కేంద్రానికి వచ్చి దాఖలు చేశారు.గంగిపల్లి సర్పంచ్ గా అంజుత్ రావు విజయం ఖాయమని డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యుడు చలిగంటి సంపత్,మాశం సాగర్,రావుల పెద్ద రవి,రావుల చిన్న రవి,రెడ్డి రమేష్,బొడ్డు నరేష్,గ్రామ నాయకులు, యువకులు,మహిళలు ధీమా వ్యక్తం చేశారు.మానకొండూర్ సర్పంచ్ అభ్యర్థిగా మడుపు పవిత్రప్రేమ్ కుమార్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు.వారి మద్దతుదారులతో తరలివచ్చి నామినేషన్ వేశారు. అలాగే వెల్ది గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కోరు కంటి మధుకర్ రావు మద్దదారులతో కలిసి హఠహాసంగా సుమారుగా 700 మహిళలు గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు. నామినేషన్ చివరి రోజు కావడంతో నామినేషన్ వేసేందుకు సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు నామినేషన్ కేంద్రాల వద్ద సుమారు రాత్రి వరకు నిలబడి నామినేషన్ దాఖలు చేశారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

-- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించు కుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక స్థానాల్లో గెలిపించాలన్నారు.

**-- మానేరు చెక్ డ్యాం ఘటన పై జ్యూడిషియల్ విచారణ చేయాలి...**

పది రోజుల క్రితం తనుగుల గ్రామ సమీపంలోని మానేరు వాగు పై నిర్మించిన చెక్ డ్యాం ధ్వంసమైన ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు వాగులో 24 కోట్లతో చెక్ డ్యామును నిర్మించారని, రాత్రికి రాత్రి చెక్ డ్యాం ఎలా కృంగి పోయిందో విచారణ చేపట్టి దోషులను బహిర్గతం చేసి, కఠినంగా శిక్షించాలని అన్నారు. రైతులకు మత్స్యకారుల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ చెక్ డ్యాం ధ్వంసం కావడంతో నీళ్ల లేక తమ భూముల్లో పంటలు పండే పరిస్థితులు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్రమైన లోతైన దర్యాప్తు జరపాలన్నారు. తమ వ్యాపారానికి అడ్డుగా ఉందని చెక్ డ్యాంను కూల్చివేశారా లేక నాసిరకం పనులతో నిర్మించడం మూలంగా కూలిందా అనే విషయాలు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణను వేగవంతం చేసి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, కుసుమ రవి తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-- స్థానిక ఎన్నికల్లో ఐక్యతను చాటాలి




**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రభుత్వం బిసిలను మోసం చేసిన నేపథ్యంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బిసిలను గెలిపించి బిసిల బలాన్ని చాటాలని ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బిసి డిటిఎఫ్ నాయకులు పర్యటించారు. గ్రామంలో బిసి, ఎస్సీ, ఎస్టీ నాయకులతో మాట్లాడి వారిని చైతన్య పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలలో సామాజిక చైతన్యం తీసుకురావడం ద్వారా ఐక్యత పెరుగుతుందని అన్నారు. బిసిలను రిజర్వేషన్ల పేరిట ప్రభుత్వం దగా చేసిందని, అందుకే మన ఓటు మనకే అనే నినాదంతో జనరల్ సీట్లలో బిసిలను గెలిపిద్దాం అన్నారు. జనరల్ సీట్లలో బిసిలు పోటీ చేయాలని, ధైర్యం చెప్పడానికి జీవించడానికి బిసి, ఎస్సి, ఎస్టీల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు. కానీ అగ్రవర్ణాల మీద పోటీ చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ధైర్యం చాలడం లేదని, ముందుకు రావడం లేదని, ఇంకా అంధకారంలోనే ఉన్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పోటీ చేసే హక్కు ప్రతి ఒక్క కులానికి ఉంటుందని, ప్రతి ఒక్కరు ముందుకొచ్చి జనరల్ సీట్లో బిసిలు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య బిసి ఉద్యమ వేదిక మండల కన్వీనర్ సాదుల రవీందర్, భీమోజు సదానందం, గోస్కుల ముత్యం రాజు, కొలిపాక సారయ్య, వేల్పుల రత్నం, ఆళ్ల కేశవులు, పుల్లూరి బిక్షపతి, పులి జగన్నాథం, పెట్టం కుమార్, స్వామి, వేల్పుల ప్రభాకర్, కే. రాజేందర్, తాళ్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి స్కూల్ లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ కెజిబివి స్కూల్ లో మానసిక ఆరోగ్యం గురించి సైకియాట్రిస్ట్ డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఎక్కువగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిలకు గురి కాకుండా ఉండాలని, ఒక ప్రణాళిక బద్ధంగా సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని సూచించారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని, నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. పరీక్షలలో పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఎవరికైనా భయం, ఆందోళన కలిగిన, ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని గుర్తు చేశారు. శీతాకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన, హెచ్ఈఓ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జవాన్ భార్య సర్పంచ్ బరిలో...

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన కాసురి మమత సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. ఆమె భర్త సిఐఎస్ఎఫ్ జవానుగా దేశ సేవలో ఉన్నారు. గ్రామం లో గ్రూపు రాజకీయాలతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్ బరిలో నిలిచానని మమత తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేయాలని ఆమె అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల సహకారంతో సర్పంచ్ బరిలో నిలిచానని, గ్రామస్తులంతా ఓటుతో ఆశీర్వదించి తనని గెలిపించాలని కోరారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మంగళవారం పురుషుల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ (ఎన్.ఎస్.వి) శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా 28 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, డాక్టర్ జరీనా, హెల్త్ అసిస్టెంట్ సత్యం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

-- చేరికలతో పార్టీ క్యాడర్ లో జోష్ నింపుతున్న ప్రణవ్...



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దగ్గర పడుతున్న వేళ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని, హుజురాబాద్ అభివృద్ధి కావాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తోనే సాధ్యమని, దాని తాలూకు ఆనవాళ్లు గత రెండేళ్లలో చూశామని, మరల అలాంటి అభివృద్ధి కావాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నూతనంగా పార్టీలోకి చేరిన కార్యకర్తలు, నాయకులు తెలిపారు. హుజురాబాద్ మండల పరిధిలోని రాజపల్లి గ్రామం నుండి చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనుమాండ్ల భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు, అనుమాండ్ల రాజిరెడ్డితో పాటు 20 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే 3 ఏళ్ల ప్రణాళికలో గ్రామాల్లో అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, దానికి అనుగుణంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతామని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఇల్లంతకుంటలో విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్

**వీణవంక, ప్రభాత వార్త:**

జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని ఇల్లందకుంట విద్యుత్ సబ్ స్టేషన్ లో నేడు విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని లోక్ అదాలత్ చైర్మన్ ఎన్.వి.వేణుగోపాల చారి మంగళవారం తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, సర్వీసుల పేరు మార్పు, కేటగిరి మార్పు, కొత్త సర్వీస్ ల మంజూరు, బిల్లులు హెచ్చు తగ్గులు తదితర సమస్యల పై దరఖాస్తులు చేసుకోవాలని ఆయన వివరించారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నేతలు

-- స్థానిక సంస్థల వేళా కాంగ్రెస్ కు షాక్...

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్దపెల్లి మహిపాల్ రెడ్డి తో పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు కాక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ బిఆర్ఎస్ నేత బండారు ముత్తయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరేందుకు రాగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తో గ్రామాలాభివృద్ధి జరిగిందని అన్నారు. ఎల్లావేళలా నేతలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# అవగాహనతో వ్యవహరించడం సైబర్ మోసాల నివారణకు అత్యంత కీలకం

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**-కమిషనరేట్‌లో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రత్యేక కార్యక్రమం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





సైబర్ మోసాల నివారణకు సమయానికి ఫిర్యాదు చేయడం... అవగాహనతో వ్యవహరించడం అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం కమిషనరేట్‌లో తెలంగాణ సైబర్‌సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సిపి అంబర్ కిషోర్ కమీషనరేట్‌లోని పోలీస్ అధికారులు, తమ పరిధిలోని విద్యార్థులు జూమ్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొనర్నారు. సైబర్ నేరాలపై విద్యార్థుల అవగాహన కోసం ప్రత్యేకంగా ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ తెలంగాణలో సైబర్ భద్రతను మరింత బలోపేతం చేసే ముఖ్య కార్యక్రమమని తెలిపారు. ఆరు వారాల పాటు ఒక్కో వారం ఒక్కో అంశంపై ప్రతి పోలీస్ స్టేషన్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ వారియర్స్ ద్వారా అధికారుల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు కాల్ చేయాలని, ప్రజలు జాగ్రత్తగా ఉంటేనే ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం సత్ఫలితం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, సిసిపిఎస్ ఎసిపి రంగా రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎస్ఐ మారుతి, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ తదితరులున్నారు.

# పెద్దపల్లి మండలంలో మొదలైన ఎన్నికల కోలాహలం

**నేటి నుంచి మూడోవ విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ**

**మండలంలో 30 సర్పంచ్... 294 వార్డు స్థానాలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లి మండలంలో ఎన్నికల కోలాహలం మొద్కలెంది. 2 ఏళ్లుగా గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మండలంలో నేటి నుంచి ప్రారంభయ్యింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి దశ నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ మూడవ విడతలో పెద్దపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తుండగా మండలంలో నేటి నుంచి సందడి మొదలయ్యింది. మూడవ విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. దీంతో ఇప్పటికే అధికారులు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అన్ని చర్యలు చేపట్టారు.

**నామినేషన్ల కేంద్రాల వివరాలు ఇలా**

మండలంలోని 30 గ్రామ పంచాయతీలను 12 క్లస్టర్లుగా విభజించి, నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో అభ్యర్థుల దూరం వెళ్లే పరిస్థితి ఉండదు. తుర్కలమద్దికుంట నామినేషన్ కేంద్రంలో తుర్కల మద్దికుంట, నిట్టూరు, రంగాపూర్ నామినేషన్ కేంద్రంలో సబ్బితం, రంగాపూర్, దేవునిపల్లి, బ్రాహ్మణపల్లి నామినేషన్ కేంద్రంలో రాగినేడు, కుర్మపల్లి, బ్రాహ్మణపల్లి, రాఘవాపూర్ నామినేషన్ కేంద్రంలో రాఘవాపూర్, అందుగులపల్లి, పెద్దకల్వల నామినేషన్ కేంద్రంలో పెద్దకల్వల,పెద్దబొంకూర్ , నిమ్మనపల్లి, రాంపల్లి రైతువేదిక నామినేషన్ కేంద్రంలో మారెడుగొండ, గుర్రాంపల్లి, రాంపల్లి, కొత్తపల్లి నామినేషన్ కేంద్రంలో కొత్తపల్లి, మూలసాల, కాసులపల్లి నామినేషన్ కేంద్రంలో కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం, ముత్తారం నామినేషన్ కేంద్రంలో గౌరెడ్డిపేట, హన్మంతునిపేట, ముత్తారం, బొంపల్లి నామినేషన్ కేంద్రంలో బొంపల్లి, కనగర్తి, కాపులపల్లి, చీకురాయి నామినేషన్ కేంద్రంలో భోజన్నపేట, చీకురాయి, అప్పన్నపేట నామినేషన్ కేంద్రంలో అప్పన్నపేట అభ్యర్థులు నామినేషన్లు వేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

**మండలంలో 30 సర్పంచ్... 294 వార్డు స్థానాలు**

పెద్దపల్లి మండలంలో 30 సర్పంచ్, 294 వార్డు స్థానాలకు మూడవ విడత కింద జరుగనున్నాయి. ఇందులో సర్పంచ్ స్థానాల్లో 8 జనరల్, 7 జనరల్ మహిళ, 5 బిసి జనరల్, 4 బిసి మహిళ, 3 ఎస్సీ జనరల్, 3 ఎస్సీ మహిళ రిజర్వ్ చేశారు. అదేవిధంగా వార్డు స్థానాలకు జనరల్ 84, జనరల్ మహిళ 63, బిసి జనరల్ 38, బిసి మహిళ 37, ఎస్సీ జనరల్ 28, ఎస్సీ మహిళ 27, ఎస్టీ జనరల్ 1, ఎస్టీ మహిళ 1 రిజర్వ్ చేశారు.

**ఎన్నికల అధికారులకు శిక్షణ**

పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో మంగళవారం ఎన్నికల నామినేషన్లకు సంబంధించిన ఎన్నికల రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎంపిడిఓ కొప్పుల శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. నామినేషన్లకు సంబంధించి మెటిరీయల్ అందజేసి, నామినేషన్ కేంద్రాలను అలాట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శరత్, ఆఫీస్ సూపరింటెండెంట్ రవి కుమార్ ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- **కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి**
- **పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## కార్మికుల భద్రతకు ప్రభుత్వ బీమా పాలసీలు

**-మున్సిపల్ కమిషనర్ రమేష్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికుల భద్రత కోసం వివిధ ప్రభుత్వ బీమా పాలసీల ద్వారా భద్రత కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా అందించే వివిధ పాలసీల పై కార్మికులకు పెద్దపల్లి పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ మోహన్ సాయి తో కలిసి అవగాహన కల్పించారు. ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ల ద్వారా మూడు స్కీముల ను కల్పించిందని 549 రూపాయలతో పాలసీ పొందితే యాక్సిడెంట్ డెత్ తో పాటు శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి పది లక్షలు ప్రమాద బీమా కల్పిస్తుందని కాళ్లు చేతులు కోల్పోయిన వారికి సైతం పది లక్షల రూపాయలు అందించడంతో పాటు వైద్య ఖర్చులకు 60 వేల రూపాయలను అందిస్తుందని బాధితుల కుటుంబంలోని ఇద్దరూ పిల్లల చదువుల ఖర్చులకు లక్ష రూపాయలు అందిస్తుందని రవాణా సౌకర్యం చార్జీలను 25 వేల రూపాయలు అందించడంతోపాటు అంత్యక్రియలకు సైతం డబ్బులను అందించే సదుపాయం కల్పించిందని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ద్వారా 436 రూపాయలు చెల్లిస్తే ఏలాంటి మృతి చెందిన వారి కైనా రెండు లక్షల రూపాయలు అందిస్తుందని కేవలం ఒక్క వారం రోజుల్లోనే డబ్బు చేతికి అందేలా పాలసీ ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షలు వర్తిస్తాయని పేర్కొన్నారు. కార్మికులకు 549 రూపాయల పాలసీని మున్సిపల్ చెల్లిస్తుందని కార్మికులు 460 రూపాయలు చెల్లించి ఇతర పాలసీలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, రాజ్ కుమార్ సిబ్బంది, కార్మికులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 5న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణ

**-నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో ఈనెల 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమానికి ఐటి, ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని, డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళా కు హాజరు కావాలని అన్నారు. కంపెనీ ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి 4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొండగట్టు అంజన్నకు ముడుపులు...మొక్కులు...

### అంజన్న ఆలయంలో భక్తులతో అభ్యర్థుల సందడి



**మల్యాల, ప్రభాతవార్త** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించు కుంటే అన్ని విజయాలే జరుగుతాయన్న నమ్మకంతో సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తారు, అయితే ఈసారి సర్పంచ్ ఎన్నికలు రావడంతో అనేకమంది ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో తమ గెలుపు కోసం ఆలయం లో తమ కోరిక నెరవేరాలని ముడుపులు కట్టేందుకు తరలి వస్తున్నారు, దీంతో కొండపైన మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ పెరిగింది, ఈ సందర్భంగా శ్రీ స్వామివారిని దర్శించుకోవడం తో పాటు, భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు, మరోవైపు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా శ్రీ స్వామివారి సన్నిధిలో దర్శించుకుని తమ గెలుపు కోసం ముడుపులు కట్టి వెళ్లిపోయారు, దీంతో ఆలయానికి భక్తులు రద్దీ పెరగడంతో కొండ పైన వాహనాల పార్కింగ్ వద్ద ఇబ్బందులు తలెత్తకుండా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్లియరెన్స్ చేశారు, ఆలయంలో కూడా ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు

# ప్రభుత్వ అయ్యప్ప దీక్షాపరుల పట్ల వివక్ష తగదు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సెక్యులరిజం అనే పదానికి అసలైన అర్థం ఒక మతానికి ఒక న్యాయం, మరొక మతానికి మరోక న్యాయం అని కొత్తగా విడుదల చేసిన ఈ రెండు జీ.వో లను చూస్తేనే అర్థం అవుతుందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో మొదటిది రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ముస్లిం ఉద్యోగులందరికి పవిత్ర రంజాన్ నెల మొత్తం ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకి ఇంటికి వెళ్లే వెసులుబాటు కల్పించి ప్రార్థనలు చేసుకోవడానికి ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపింది. హిందువులు పవిత్రంగా అయ్యప్ప మాలలు వేసుకుంటే నల్ల బట్టలు వేసుకోవాలి, చెప్పులు వేయరాదు, గడ్డం తీయరాదు. కానీ ఈ ప్రభుత్వం హిందూ పండగలు, దీక్షలకు మాత్రం ఏలాంటి వెసులుబాటు కల్పించకపోగా రెండవ ఉత్తర్వులో అయ్యప్ప మాల వేసుకునే పోలీసు ఉద్యోగులు డ్యూటీ లో ఉన్నపుడు నల్ల బట్టలు వేసుకోరాదని, గడ్డం పెంచరాదని, చెప్పులు లేకుండా ఉండరాదని, ఒకవేళ పోలీస్ సిబ్బంది దీక్ష తీసుకోవాలంటే మాత్రం వారు ఖచ్చితంగా సెలవు పెట్టాలని నిబంధనలు విధించడం విడ్డురంగా ఉందన్నారు. ఒక మతం వారికి ప్రతిరోజు మందుగా ఇంటికి వెళ్ళే అవకాశం, మరోక మతం వారైన ప్రజలను రక్షించే పోలీసులకు ఏలాంటి వెసలుబాటు లేకపోగా వారి సొంత సెలవులే వాడుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ఈ రెండు ఉత్తర్వులను చూస్తే కాంగ్రెస్ సెక్యూలరిజం ఎంటో అర్థమవుతుందని, ఇలా హిందువుల పట్ల, మాల వేసుకున్న హిందు ఉద్యోగుల పట్ల వివక్ష తగదని, ఇకనైన పవిత్ర అయ్యప్ప మండల దీక్షా పరులకు ప్రభుత్వమే అన్నీవిదాలా వెసులుబాట్లు కల్పించి అయ్యప్పస్వామి దర్శనానికి సెలవులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ జాగృతిలో పలువురి చేరికలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి మండలంలో చొప్పదండి మండల ఇంచార్జ్ రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన మమత రెడ్డి , బోడ ఎల్లారెడ్డి, బోడ రాకేష్ రెడ్డి. మ్యాకల అరుణ్,గోగులకోండ మధు,గోగులకండ మహేందర్, గొల్లపల్లి రమేష్, తదితరులు తెలంగాణ జాగృతిలో చేరారు.. జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరి ప్రసాద్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో జాగృతి బలోపేతంలో భాగంగా పలువురు నాయకులు కవితక్క నాయకత్వంలో పనిచేస్తామని ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. చొప్పదండి నియోజక వర్గం లో జాగృతి బలోపేతం చేసి త్వరలోనే అన్ని స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు ఇస్తామని తెలిపారు. గత ఇరవై సంవత్స రాలుగా జాగృతి తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాల కాపాడడం కోసం పనిచేస్తుందని చొప్పదండి నియోజకవర్గంలో జాగృతికి బలమైన నిర్మాణం ఉందని తెలిపారు మరి కొంతమంది జాగృతిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడు శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్, చొప్పదండి మండల అధ్యక్షులు పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు

# బాలబాలికలు ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్నేహిత పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి పి మోహన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మెడికల్ ఆఫీసర్ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిని ఏఈఓ రమ్య జోష్న పాల్గొన్నారు. ఏఈఓ రమ్య జోష్ణ స్నేహిత ప్రోగ్రాం పై విద్యార్థిని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ విద్యార్థులు మత్తు పదార్థాలకు ఫోన్కు దూరంగా ఉండాలని ఆత్మస్థైర్యంతో చదువుకోవాలని అన్నారు. మండల విద్యాధికారి పి మోహన్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనే ధైర్యాన్ని కలిగి ఉండాలని బాలబాలికలు ఆత్మ రక్షణ విద్యను నేర్చుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన స్టేట్ ఎలక్షన్ కమిషన్ అబ్జర్వర్

**మల్యాల, ప్రభాత వార్త**



మల్యాల మండలంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిశీలకులు రమేష్ సందర్శించారు, ఈ సందర్భంగా మల్యాల, ముత్యంపేట క్లస్టర్ కేంద్రాలను ఆయన సందర్శించి అక్కడ ఏర్పాట్లు, నామినేషన్ పత్రాల స్వీకరణ తీరును పరిశీలించారు, ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న అక్కడ సిబ్బందికి తగు సూచనలు కూడా అందజేశారు, ఆయనతో పాటు జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డిఓ రఘువరన్ , ఎంపీడీవో స్వాతి ఎంపీఓ అనుపమ, మేజర్ పంచాయతీ ఈవో సంగ్నే శ్రీకాంత్ , ముత్యంపేట కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు ,

# చొప్పదండి వార్త

# అట్టహాసంగా రాజ్నార తాజా మాజీ ఉప సర్పంచ్ పిట్టల శ్రీనివాస్ నామినేషన్



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలో 2 విడతలో ఈనెల 14 న జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు గాను మంగళ వారం చివరి రోజు అభ్యర్థుల నామినేషన్ల దాఖలు హోరెత్తింది, ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాజా, మాజీలు కూడా రిజర్వేషన్ అను కూలించిన స్థానాల్లో రంగంలో దిగారు, మండలంలోని రాజారం గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ పిట్టల శ్రీనివాస్ తమ నామినేషన్ల దాఖలకు అట్టహాసంగా ప్రజల మద్దతు తో కలిసి తమ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇప్పటివరకు గ్రామ అభివృద్ధి కోసం ఉప సర్పంచ్ గా ఎంతో కృషి చేశానని, గ్రామ సర్పంచ్ జనరల్ స్థానం అనుకూలించడంతో, ఈసారి సర్పంచ్ స్థానంకు పోటీ చేయాలని ప్రజల నుండి తనకు మద్దతుతో పాటు వారి సహకారం లభించడంతో ఎన్నికల బరిలో ఉండేందుకు నిర్ణయించుకొని నామినేషన్ వేసినట్లు తెలిపారు, గ్రామ ప్రజల ఆశీర్వాదం తనకే ఉందని, రాజకీయలకతీతంగా ప్రజలు కోరుకున్న విధంగా గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతంగా తీర్చిది, అభివృద్ధి పరిచి ప్రజల ఆశలను నెరవేర్చుతానని పేర్కొన్నారు,

# కొండగట్టు బాధితులకు జగిత్యాల వర్తకుల చేయూత

### నగదు, బట్టలు, సామాగ్రి అందజేత



**మల్యాల , ప్రభాత వార్త** జగిత్యాల కు చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) హోల్సేల్ అండ్ రిటైల్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మంగళవారం ఒక లక్ష విలువ చేసే బట్టలు, స్టీలు వంట సామాగ్రి, తోపాటు ప్రమాదంలో స్నర్వ కోల్పోయిన 8 మంది కుటుంబాలకు 10 వేల చొప్పున ఆర్థిక సహాయం జగిత్యాల డిఎస్పి రఘుచందర్ చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా, వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్, ఉటూరి నవీన్ లు, వర్తకులు బాధితులను పరామర్శించి తాము అండగా ఉంటా రని తెలిపారు, ప్రజలంతా ఆన్లైన్ వ్యాపారాలను ప్రోత్సహించ కుండా స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని, స్థానికులకు స్థానిక వ్యాపా రులు మాత్రమే పెద్ద మనసుతో సహకరిస్తారని, కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తాయని అన్నారు కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ , జగిత్యాల జిల్లా ఏజెన్సీస్ అండ్ డిస్ట్రి బ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వూటూరి నవీన్, జగిత్యాల హోల్ సేల్ అండ్ కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు శీల శ్రీనివాస్, ఇత్తడి అండ్ స్టీల్ వ్యాపారుల సంఘ కార్యదర్శి ఉప్పుగండ్ల రవీందర్ , గరిపెల్లి సంపత్ కుమార్, జిల్లా రంజిత్ భోనగిరి వాసు (ఫర్టిలైజర్స్), అయిండ్ల రాజిరెడ్డి, సూర రంజిత్, కోటగిరి సంజయ్ గాంధీ పాల్గొన్నారు

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇన్‌ఛార్జి కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీ 2వ విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లిలోని ఆర్‌ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్‌తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా ఖచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలను నింపాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపిడిఓకు సూచనలు చేశారు.

### -లారీలు అందుబాటులో ఉండాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఎఎంసి ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు.



అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమా అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపిడిఓ జయశీల తదితరులున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య

రుద్రంగి ప్రభాత వార్త:
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య అన్నారు. రుద్రంగిమండల కేంద్రంలో జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాలను రుద్రంగి ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రుద్రంగి ప్రెస్ క్లబ్అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్లోమహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని, అర్హులైజర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు వంటి పలు డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎలిగేటి సూర్యకిరణ్, జిల్లాకార్యవర్గ సభ్యులు కూర్మచెలం



సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ సభ్యులు బింగిశెట్టి వెంకటేష్, ఆకుల గంగాధర్, సుడిగేవు పరుశురాం, ఎలిగేటి ప్రదీప్, తుమ్మనపెల్లిశ్రీనివాస్, పోగుల మోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

రుద్రంగి ప్రభాత వార్త:



బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమైతుందని రుద్రంగి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి గంగంస్వరూపరాణికి అవకాశం కల్పిస్తే గ్రామంలో ఇంకా అభివృద్ధి జరుగుతుందని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు దేగావత్‌తిరుపతిలు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గంగం స్వరూపరాణిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని సెస్ డైరెక్టర్ఆకుల గంగారాం, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రుద్రంగిలోని 6వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులుమాట్లాడుతూ గ్రామంలో నిస్వార్థంగా పని చేసేందుకు ముందుకు వస్తున్నామన్నారు. గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ పార్టీబలపర్చిన అభ్యర్థి గంగం స్వరూపరాణికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు దేగావత్‌తిరుపతి, మాజీ సర్పంచ్ దేగావత్ సరిత, నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, నాగులపల్లి రవి, కోడగంటి శ్యామ్, దయ్యానారాయణ, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, గాజె నరేష్, నర్సయ్య, మణిదీప్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గీతా జయంతి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులుగా కొనసాగుతున్న గీతా జయంతి ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మహోత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ఉదయం నాగిరెడ్డి మండపంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, గీతాహోమం స్వామివారికి ఏకాంతంగా నిర్వహించారు. స్వామివారి అనుబంధ ఆలయాలలో శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 11గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాసన శాస్త్రోక్తంగా నిర్వహించి, గీతాజయంతి ఉత్సవాలకు ఘనంగా ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, రికార్డ్ అసిస్టెంట్ తమిళ సంతోష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ చత్రులాల్

చందుర్తి ప్రభాతవార్త
చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ననుగుల మాజీ సర్పంచ్ లకావత్ చత్రులాల్ మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చత్రులాలతో పాటు నాయకులు గుగులోత్ రమేష్, రూప్ సింగ్, నరేష్ తదితరులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్



పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా చత్రులాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు..దేవుని తండా పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామ స్వామి, నాయకులు నాగరాజు, ముస్కు ముకుంద రెడ్డి, ఎగోలపు శ్రీనివాస్, బొల్లిపెల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ రజిత

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత తన బృందంతో మంగళవారం తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఇతర పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో (అల్లోపతి, ఆయుష్, యూనానీ, సిద్ధ) తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ధరల పట్టిక బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. అంతేగాకుండా డాక్టర్ల వివరాలు, సిబ్బంది వివరాలు ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రి వ్యర్థాలను బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ వారికి ఇస్తే నిబంధనల ప్రకారం, శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాలను నిర్మూలిస్తారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి



బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

మంథని వార్త

# గెలుపే ధ్యేయంగా అధికార పార్టీ అడుగులు

## గ్రామంలో కాంగ్రెస్ నుండి ఒక్కరే పోటీ చేసే విధంగా చర్యలు

మంథని ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎక్కువ మంది అభ్యర్థులు పోటీకి ఉండటంతో ఇతర పార్టీ వాళ్ల సర్పంచ్‌గా గెలుపొందారని దానిని దృష్టిలో పెట్టుకొని ఈసారి కాంగ్రెస్ పార్టీ నుండి కేవలం ఒకే అభ్యర్థి బరిలో ఉండే విధంగా పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తుంది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు ఆయా మండలాల్లోని గ్రామపంచాయతీ లో పోటీ చేస్తున్న అధికార పార్టీకి చెందిన వారిని ఏకతాటిపైకి తీసుకువచ్చే విధంగా గత రెండు రోజుల నుండి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందినవారు 3 నుండి 4 గురు వరకు నామినేషన్లు వేసి ఉన్నారు. కాగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రతి గ్రామపంచాయతీ లో ఒక్కరే నామినేషన్ వేశారు. ఇదే విధంగా గత సర్పంచ్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో నామినేషన్ వేయడంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులు సర్పంచ్ లు గా విజయం సాధించారు. ఈసారి అలాంటి తప్పులు జరగకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పకడ్బందీ చర్యలు చేపట్టింది. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచులు గా నామినేషన్ వేసిన వారందరి తో ఆయా మండల పార్టీ అధ్యక్షులు సమావేశాలు ఏర్పాటు చేసి అధిష్టానం దృష్టికి వారి పేర్లను తీసుకెళ్లారు. కాగా అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్కరు అనుగుణంగా పనిచేయాలని అధిష్టానం అభిప్రాయాన్ని ధిక్కరించ కూడదని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం ఎవరి పేరు సూచిస్తే వారే సర్పంచ్ బరిలో ఉండాలని మిగిలిన వారు పోటీ నుండి తప్పుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేటి మధ్యాహ్నం వరకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియనుండటంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరిని బరిలో ఉంచుతుందో ఎవరిని తప్పుకునే విధంగా చూస్తుందో వేచి చూడాలి. కాగా గ్రామాల్లో అందరి దృష్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థి పైనే ఉంది

## అంతర్గత ఉద్యోగులకు పదోన్నతి పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2లో విధులు నిర్వహిస్తున్న అర్హత గల 8 మంది అంతర్గత ఉద్యోగులకు ఎంవిటిసిలో పదోన్నతి పరీక్షలను చేపట్టారు. అసిస్టెంట్ చైన్ మెన్, చైన్‌మెన్, హెడ్ చైన్ మెన్ పోస్టులకు పదోన్నతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను ఎస్ఓటూజిఎం రామగుండం, డిజిఎం సర్వే ఉజ్వల్ బందోపాధ్యాయ, సర్వే ఆఫీసర్ రవీందర్, ఎంవిటిసి మేనేజర్ సురేష్ బాబు, డివైపిఎం వంశీధర్ ఈ పరీక్షలను పర్యవేక్షి ంచారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ ఆధ్వర్యంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ రాంచంద్రం, ఇంటలిజెన్స్ గార్డు మహబూబ్ అలీ పరీక్ష సెంటర్‌ను తనిఖీ చేశారు.

## ఉత్తమ సేవా ప్రతిభ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ రద్దు

### జిల్లా ఇన్‌ఛార్జి మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా (ఇన్‌ఛార్జి) మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, ఫెలిసిటేషన్ 2025 క్రిస్మస్ వేడుకల కోసం ప్రెస్ నోట్ జారీ చేయడం తక్షణమే నిలిపివేయబడుతుందని, అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత తదుపరి సూచనలు జారీ చేయబడతాయి అని మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ తెలియచేసినందున ఈ రోజు అనగా తేది.02.12.2025 న ప్రచురితమైన ఫెలిసిటేషన్ 2025 క్రిస్మస్ వేడుకల అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ (ఇన్‌ఛార్జ్ ) అధికారి పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వైద్య సిబ్బందికి జాతీయ కార్యక్రమాలపైన సమీక్ష

### డి.ఎం.ఎచ్. ఓ. వాణిశ్రీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పెద్దపల్లి డి ఎం హెచ్ ఓ వాణిశ్రీ మంగళవారం సందర్శించారు. గర్రెపల్లి, కొలనూర్, ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ ఈ నెల థీమ్ అప్పుడే పుట్టిన బిడ్డ సంరక్షణ అవసరాన్ని తెలియజేయడం పై ఆశలకు వివరణాత్మక అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే లేదా కనీసం ఒక గంటలోపు ముర్రు పాలు పట్టించడం, కంగారు విధానంలో శిశువును వెచ్చగా ఉంచడం, అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, ప్రమాద సూచనలు, లక్షణాలపై తల్లులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తూ, తొలి రెండు ఆరోగ్య పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లలో, మూడవ , నాల్గవ పరీక్షలను సుల్తానాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రము లో నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల కోసం గర్భిణీల తరలింపునకు 102 ప్రభుత్వ వాహన సేవలను వినియోగించుకోవాలని సూచించారు.గ్రామాల వారీగా జ్వరాల సర్వే నిర్వహించాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. తగ్గని దగ్గు, జ్వరం , బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే స్పూటం పరీక్షలకు పంపించి, క్షయవ్యాధి నిర్ధారణ చేయాలని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు డ్యూ లిస్టు ప్రకారం 100 శాతం వ్యాధినిరోధక టీకాలు వేయాలని, ఎవరూ వ్యాక్సిన్ డ్యూ లేకుండా చూడాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలనను కచ్చితంగా పాటించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి రాజమోళి, శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, కిరణ్ కుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్, జిల్లా డేటా మేనేజర్ మహేందర్, డి.పి.ఎం. ఓ. దేవి సింగ్, డి.పి.సి.తీట్ల రాజేశం, సంబధిత ఆరోగ్య కేంద్రం ల వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మీసేవ నిర్వాహకులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆరిఫుద్దీన్ ను మంగళవారం మీసేవ నిర్వాహకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అట్టెం రాజేందర్, ప్రయాకర్రావు చంద్రశేఖర్,పర్శవేనా సతీష్, పుప్పాల సతీష్, మేడి వెంకటేశ్వర్లు, బండారి రమేష్, వేల్పుల శ్రీకాంత, కాయితోజు సాయి కిరణ్ పాల్గొన్నారు.

## నూతన జంటకు వంట సామాగ్రి అందజేత

మంథని రూరల్ ప్రభాతవార్త:




చేయూత మంత్రపురి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంథని మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన నూతన జంటకు మంగళవారం వంట సామాగ్రి ని అందించారు. మంథని పట్టణానికి చెందిన 1989 90 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ వారు ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నూతన జంటకు వంట సామాగ్రిని అందించారు. చేయూత మంత్రపురి సంస్థ ద్వారా తమకు వంట సామాగ్రిని అందించిన పట్ల నూతన దంపతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో సంస్థ సభ్యులు కోటయ్య, నస్పోగారి రాము, కొమురోజు మధు, పెండం నరేందర్, తోట సత్యం, మంథని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4న విద్యుత్ వినియోదారుల సమస్యల పై ప్రత్యేక సమావేశం

మంథని రూరల్ ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల సమస్యల పైన ఈ నెల 4న బిట్టుపల్లి సబ్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. మండలం లోని బిట్టుపల్లి సబ్ స్టేషన్ లో (సిజిఆర్ఎఫ్) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఉదయం 10:30 మంథని,ముత్తారం, రామగిరి, కమాన్పూర్, మండలాలలో విద్యుత్ వినియోదారులు వారికి సంబంధించిన విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ సమస్యల పై అవసరమైన సలహాలు సూచనలను కూడా అందించాలని కోరారు.

## అంబేద్కర్ విశ్వ విద్యాలయం డిగ్రీ పరీక్ష ఫీజుల ప్రకటన విడుదల

గోదావరిఖని, ప్రభాతవార్త:

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గోదావరిఖని డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన కీలక సమాచారం విడుదలైంది.కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ ఓజా వెల్లడించిన వివరాల ప్రకారం!!డిగ్రీ 1వ సంవత్సరం 1వ సెమిస్టర్, 2వ సంవత్సరం 4వ సెమిస్టర్, 3వ సంవత్సరం 6వ సెమిస్టర్ పరీక్షల ఫీజులు చెల్లించడానికి డిసెంబర్ 27నే చివరి తేదిగా నిర్ణయించారు. ప్రతి సబ్జెక్టుకు పరీక్ష ఫీజు రూ.150 ఉంది. బీఎస్సీ, బికాం (కంప్యూటర్/సైన్స్) విద్యార్థులు అదనంగా ల్యాబ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.పరీక్షలను ఫిబ్రవరి 7 నుంచి 28 వరకు ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు కాలేజీ కోఆర్డినేటర్ డా. బి. సుబ్బారావు తెలిపారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తో పాటు మరికొందరు నాయకులు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఉపసర్పంచ్ పందిరి అశోక్ తో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెసేతర నాయకులు గూళ్ళ గంగన్న, మహమ్మద్ సంషుద్దీన్, రషీద్, ఇతర నాయకులు,కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థుల



విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,సంగ నర్సింహులు, బీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్, జంగిల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా శాఖ మంత్రిని కలిసిన స్థానిక క్రీడాకారిణి

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురికి పట్టణానికి చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని రంగు విరించి స్వప్నిక ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన ఫెడరేషన్ కప్ లో గోల్డ్ మెడల్ సాధించగా, మంగళ వారం హైదరాబాదులో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసింది. ఫెడరేషన్ కప్ లో గోల్డ్ మెడల్ సాధించిన స్వప్నిక మొదటగా రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను కలవగా ఆమెను అభినందించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన న్యూ స్పోర్ట్స్ పాలసీ గురించి ఆమెకు వివరించి క్రీడా శాఖ మంత్రి వద్దకు పంపించారు.పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, వారికి కావలసిన అవసరాలను సమకూరుస్తామని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చినట్ల స్వప్నిక తెలిపింది. ఈ సందర్భంగా ఇరువురు మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

ధర్మపురి, ప్రభాతవార్త



సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా చూడాలని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ నామినేషన్ల కు సంబంధించి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆర్వో, ఏఆర్ఓ లతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ కోసం మండలంలో ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు సంబంధించి మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీడియో రవీందర్,టిటిటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



నేటి నుండి గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. 3వ దశకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కు సర్వం సిద్ధం చేశారు. 3 వ తేదీ నుండి 5వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు 8 క్లస్టర్ గ్రామపంచాయతీలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. మండలస్థాయి అన్నిరాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నామినేషన్ల పైన ఉన్న సందేహాలను నివృత్తి చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ వారి కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట శివారులోని దిగువ కొండగట్టు లో సోమవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో 30 బొమ్మల దుకాణాలు నామరూపాలు లేకుండా కాలిపోయి సర్వం కాలిపోయిన సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, కార్యదర్శి పెద్ద శ్రీనివాస్, ఊటూరి నవీన్, పీటా శ్రీనివాస్, ఉప్పు గండ్ల రవీందర్, గరిపెల్లి సంపత్,జిల్లా రంజిత్, బోనగిరి వాసు, అయిండ్ల రాజిరెడ్డి,సూర రంజిత్, కోటగిరి సంజయ్, తమ వంతు సహాయంగా 8 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయల నగదు, 30 కుటుంబాలకు లక్ష రూపాయల విలువైన బట్టలు బోళ్ళు జగిత్యాల డిఎస్పి రఘు చందర్,చేతుల మీదుగా బాధితులకు ఇవ్వడం జరిగింది.

## కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌లోకి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మర్తనపేట గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కలకోట భాగ్య, చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈమేరకు వారికి పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ నాయకత్వంలో సర్పంచ్‌గా గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, ఆరె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.






## దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంత్రి పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని మంత్రికి అందజేశారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



నేటి నుండి గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. 3వ దశకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కు సర్వం సిద్ధం చేశారు. 3 వ తేదీ నుండి 5వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు 8 క్లస్టర్ గ్రామపంచాయతీలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. మండలస్థాయి అన్నిరాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నామినేషన్ల పైన ఉన్న సందేహాలను నివృత్తి చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## పిల్లలకు బాలామృతం పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మూడు 5వ అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు టీ హెచ్ ఆర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం అంగన్వాడి టీచర్లు పిల్లలకు బాలామృతం గుడ్లు పంపిణీ చేశారు.పుట్టిన పిల్లల నుండి ఐదు ఐదు సంవత్సరాల పిల్లలకు ఎత్తు, బరువు వారి యొక్క కొలతలు తీసి వారి యొక్క పోషణ స్థితిని తల్లితండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి, అంగన్వాడి టీచర్లు బోజనపు అనంతలక్ష్మి, పద్మ, ఆయాలు , పిల్లలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలకు మరో 9 రోజుల సమయం ఉందని, రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని, రెండవ దశ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తయిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రణాళిక చేసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం రవాణా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రచార ఖర్చుల వివరాలు నమోదు చేసేందుకు రిజిస్టర్ లు అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచార వ్యయ వివరాలను రిటర్నింగ్ అధికారులు చెక్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థికి వ్యయ వివరాలు అందించాలని నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రతి మండలానికి బ్యాలెట్ బాక్సులు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాలకు బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రారంభించాలని అన్నారు. 21 కంటే ఎక్కువ అభ్యర్థులు గ్రామానికి లేదా వార్డుకు దరఖాస్తు చేసుకున్న సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న మండల స్థాయిలో పిఓ, ఏపిఓ లకు శిక్షణ నిర్వహించి, అక్కడే పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఓపిఓ లు డిసెంబర్ 6న మండల స్థాయిలో శిక్షణ వేదిక వద్దకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద మంచి లైటింగ్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి. వీర బుచ్చయ్య, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

## - ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వహకులకు సూచించారు. 7వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి రోజూ స్కూల్‌కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# సర్కారు బడులకు ఆదర్శం... మర్రిపల్లి గూడెం కిచెన్ గార్డెన్

- పూల సాగుతో పార్కును తలపిస్తున్న స్కూల్ మైదానం
- ప్రకృతి సోయగంతో పాటు ఆదాయం
- ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం

కమలాపూర్, ప్రభాత వార్త:

ఒకవైపు చుక్కలంటుతున్న కాయగూరలు, ఆకు కూరల ధరలు... మరోవైపు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కోసం అరాకొరగా అందిస్తున్న నిధులు వెరసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందడం నామమాత్రమవుతోంది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ స్థలాలను వినియోగించి కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆచరణలో పెట్టి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు 80 మందికి వారానికి రెండు రోజుల పాటు పౌష్టికాహారం అందిస్తున్నారు. మర్రిపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విశాలమైన ఆటస్థలం కలిగి ఉంది. ఈ విద్యా సంవత్సరం నుండే మొదట ఐదు గుంటల స్థలంతో ప్రారంభించి ప్రస్తుతం ఒక ఎకరం స్థలంలో వివిధ ఆకు కూరలు, కాయగూరలు, పూలు సాగు చేస్తున్నారు.

### ఉపాధి హామీ దన్ను...

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏదైనా సంస్థలో వేయి మొక్కలు పెంచితే ఒక వాచర్ ను నియమించుకునే వెసులుబాటు ఉండటంతో ఈ పథకాన్ని వర్తింపజేసి పాఠశాల ఖాళీ స్థలంలో ఆకు కూరలు పాలకూర, సుక్క కూర, బచ్చల కూర, గోంగూర, కాయగూరలు బెండ, వంకాయ, అలసంద, చిక్కుడు సాగు చేస్తున్నారు. బంతి, మందార, గులాబీ, మల్లె, పారిజాతం, సంపెంగ వంటి పూల చెట్లు పెంచుతున్నారు. కిచెన్ గార్డెన్ నుంచి అప్పుడే కోసిన ఆకు కూరలు, పప్పులలో, కాయ గూరలు సాంబారు లో వేయడానికి వినియోగిస్తున్నారు.

### అటు సాగు... ఇటు ప్రయోగాత్మక బోధన...

పాఠశాల విద్యార్థులకు సులువుగా గణితం బోధించడానికి త్రిభుజం, చతురస్రం, దీర్ఘ చతురస్రం ఆకారాల్లో మడులు తయారు చేసి అందులో ఆకు కూరలు సాగు చేయడం అలాగే త్రిభుజం, చతురస్రం ఎలా ఉంటాయో అవగాహన కల్పిస్తున్నారు.

### బంతి పూలతో రూ. 2 వేలు...

బంతి, మందార పూలతో పాటు అన్ని రకాల పూలను పెంచుతుండడంతో అవి ఏపుగా పెరిగి స్కూల్ గ్రౌండ్ ఒక పార్కులోకి వెళ్ళిన అనుభూతిని కలిగిస్తోంది. పాఠశాల మైదానంలో రక రకాల పూల మొక్కల సాగు కోసం వాటి నారు కొరకు పదిహేను వందల రూపాయల ఖర్చు చేసిన ఉపాధ్యాయులు ప్రతి వారం బంతి పూలు విక్రయించడం ద్వారా ఇప్పటి వరకు రెండు వేల ఆదాయం లభించిందని, ఉద్యానవనం ఇంచార్జి, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎన్. శ్రీనివాస్ తెలిపారు. వచ్చే జూన్ నెల నుండి ఔషధ మొక్కలను పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. రాజేశ్వర్ తెలిపారు. తమ పాఠశాలలోని స్థలం కొంత లోతట్టు ప్రాంతంలో వుందని, ఆ స్థలంలో మొరం పోయిస్తే కిచెన్ గార్డెన్ ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఔషధ మొక్కలు పెంచుతామని తెలిపారు.

### గ్రామ పంచాయతీ ప్రోత్సాహం..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ కోసం గ్రామ పంచాయతీ కూడా తన వంతు పాత్రగా కొన్ని సిమెంట్ స్థంబాలు సమకూర్చడం, నర్సరీ నుంచి పూల మొక్కలు పంపిణి చేశామని పంచాయతీ కార్యదర్శి మారపాక శరత్ తెలిపారు.

### అధికారుల అభినందనలు...

మర్రిపల్లి గూడెం ఉన్నత పాఠశాలలోని కిచెన్ గార్డెన్, పూల సాగును సందర్శించిన ఎంపిడివో గుండె బాబు, ఎంపివో చేతన్ రెడ్డి, ఉపాధ్యాయుల కృషిని, సంకల్పాన్ని అభినందించారు. మండలంలోని ఇతర పాఠశాలల్లో కూడా ఇదే పద్ధతిలో కిచెన్ గార్డెన్ లను అభివృద్ధి చేసి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కోరారు.









